


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
RNI APTEL : 2023/88704








కర్నూలు సంపుటి : 04, సంచిక : 11 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ సోమవారం - 21 - సెప్టెంబర్ - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


# పిఠాపురంలో రూ. 1,500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్

## నేటి నుంచే!...సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన..

- ★ రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- ★ రూ. 200 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్‌కు శ్రీకారం
- ★ మహిళా సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలు, మత్స్యకారులకు ఆధునిక పరికరాల పంపిణీ
- ★ తాగునీటి పథకాలు, రోడ్ ఓవర్ బ్రిడ్జ్ వంటి కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన



అమరావతి: ఏపీ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిఠాపురాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, సుమారు రూ. 1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి రెండు రోజుల పాటు మిగతా 2 లో

## ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి ముహూర్తం ఖరారు




- ●ఈ ఏడాది 12 రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు
- ●సెప్టెంబర్ 25న హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం
- ●శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతిగా దర్శనమిస్తున్న వినాయకుడు
- ●అనంత చతుర్దశి రోజున నిమజ్జన కార్యక్రమం

## అండమాన్‌లో అల్పపీడనం.. మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండం




- ●ఉత్తర అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం
- ●వాయుగుండంగా బలపడి ఉత్తరాంధ్ర తీరం వైపు పయనం
- ●సోమవారం నుంచి కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం
- ●తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరిక
- ●మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ సూచన




## వికసిత్ భారత్‌లో తెలంగాణ కీలకం..

- ●ఇక అప్పులపైనే ఆధారపడం
- ●కీలక ప్రాజెక్టులకు నిధుల కోసం ప్రైవేటు పెట్టుబడులపై దృష్టిపెడతాం...
- ● పెట్టుబడిదారుల నష్టభయం తగ్గించేలా ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగిస్తాం
- ●30 వేల ఎకరాల్లో నెట్--జీరో మెగాసిటీగా భారత్ ఫ్యూచర్ సిటీ

## ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం: హరీశ్ రావు




- ▶ అవకాశం ఉన్నా కరెంట్ ఇవ్వకుండా లేని కరవును సృష్టిస్తున్నారంటూ హరీశ్ రావు ఫైర్
- ▶ 24 గంటల కరెంట్ పోయి 6-7 గంటలకే పరిమితమైందని విమర్శలు
- ▶ మూడు పంటల నుంచి రైతుబంధు పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ
- ▶ పిట్ట బెదిరింపులకు భయపడేది లేదని ప్రభుత్వానికి హెచ్చరిక

# విద్యా వ్యవస్థ రాజకీయాలకు దూరంగా ఉండాలి

## విద్యతో సమాజంలో మార్పు తీసుకురావొచ్చు

విద్య, ప్రభుత్వ పాఠశాలలు అంటే సీఎం చంద్రబాబుకు చాలా ఇష్టం



కాకినాడ: విద్యా వ్యవస్థ రాజకీయాలకు దూరంగా ఉండాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావొచ్చని చెప్పారు. కాకినాడ జిల్లా ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన 'భారతీయం' కార్యక్రమంలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, ప్రభుత్వ పాఠశాలలు అంటే సీఎం చంద్రబాబుకు చాలా ఇష్టమని, గతంలో బాపట్లలో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌కు సీఎం వచ్చారని గుర్తు చేశారు. నాడు పిల్లలకు పెట్టే భోజనమే సీఎంకు వడ్డిస్తే.. ఈ భోజనం క్వాంటిటీ సరిపోదు.. పెంచాలని చెప్పారని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఓర్పు, సహనం, నైతిక విలువలు చాలా అవసరమన్న లోకేశ్.. దేశం కోసం ఆలోచించాలని, త్యాగాలకు కూడా వెనకాడకూడదని చెప్పారు. విద్యార్థుల్లో దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది

## మూడు ప్యాకేజీలుగా పనులు, డిసెంబర్‌లో శంకుస్థాపన చేసేందుకు ప్రణాళిక

- ➢ భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఏఏఐకి భూమి అప్పగింత
- ➢ వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి: ప్రజలను కోరిన సీఎం రేవంత్
- ➢ విమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది
- ➢ మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం



హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి మిగతా 2 లో




## ఏపీలో 9 కొత్త రైల్వే లైన్లు.. పోర్టులకు పెరగనున్న కనెక్టివిటీ

- ▶▶ఏపీలో కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు రైల్వే శాఖ సన్నాహాలు
- ▶▶పశ్చిమ, మధ్య భారతం నుంచి ఏపీ పోర్టులకు మెరుగైన కనెక్టివిటీ లక్ష్యం
- ▶▶రాయలసీమ నుంచి పోర్టులకు దూరం తగ్గించేలా కీలక ప్రతిపాదనలు
- ▶▶తెలంగాణ నుంచి శ్రీశైలానికి రైలు మార్గం ఏర్పాటుకు ప్లాన్
- ▶▶ప్రయాణ సమయం, సరుకు రవాణా ఖర్చులు తగ్గించడమే ప్రధాన ఉద్దేశం

## జగన్ డిమాండ్ చేసిన మరుసటి రోజే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన




- ●వైఎస్ జగన్ వార్నింగ్‌తో దిగొచ్చిన చంద్రబాబు
- ● వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జారీ చేసిన అల్టిమేటం

విజయవాడ: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జారీ చేసిన అల్టిమేటం నేపథ్యంలో




## తెలంగాణకు భారీ వర్ష సూచన.. మూడు రోజులు అప్రమత్తం

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తెలంగాణకు వర్ష సూచన

రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

సోమవారానికి వాయుగుండంగా, మంగళవారానికి తీవ్ర వాయుగుండంగా బలపడనున్న అల్పపీడనం

గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు

సెప్టెంబర్ 24న పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు

# దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలి

## రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ సవాల్

- ▶ ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి
- ▶ కరెంటు కోతలతో రైతులు అల్లాడుతున్నారని.. రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోం
- ▶ ప్రకృతి కావాల్సినన్ని నీళ్ళు ఇచ్చినా రైతులకు సాగునీరు లేదు"



వనపర్తి జిల్లా: కాంగ్రెస్ నేతలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని.. మిగతా 2 లో

## యెమెన్‌లో భీకర పోరు.. 24 గంటల్లో 44 మంది మృతి

ఢిల్లీ: యెమెన్‌లో ప్రభుత్వ దళాలు, హౌతీ తిరుగుబాటుదారుల మధ్య ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. గత 24 గంటల్లో జరిగిన భీకర పోరులో కనీసం 44 మంది మరణించినట్లు సైనిక వర్గాలు వెల్లడించాయి. దేశ నైరుతి ప్రాంతంలోని తాయిజ్, లహిజ్ ప్రావిన్సుల్లో ఈ ఘర్షణలు చోటుచేసుకున్నాయి. తాయిజ్ ప్రావిన్సులోని అల్-కదా, అల్-వాజియా ప్రాంతాల్లో హౌతీలు జరిపిన దాడులను ప్రభుత్వ బలగాలు తిప్పికొట్టాయి. ఈ ఘర్షణల్లో ఆరుగురు ప్రభుత్వ సైనికులు, 11 మంది హౌతీ సాయుధులు మరణించారు. మరోవైపు, లహిజ్ ప్రావిన్సులో వ్యూహాత్మకంగా కీలకమైన బాబ్ అల్-మండెబ్ జలసంధి సమీపంలోని కహుబాబ్ పర్వత ప్రాంతం స్వాధీనం కోసం జరిగిన పోరులో 12 మంది సైనికులు, ఒక కమాండర్‌తో సహా 15 మంది హౌతీ తిరుగుబాటుదారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నెల ఆరంభంలో హౌతీ రెబల్స్ కీలకమైన మోఖా నౌకాశ్రయంతో పాటు బాబ్ అల్-మండెబ్ జలసంధిలోని మయూన్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో ఈ తాజా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం ఇరు పక్షాలు ఎర్ర సముద్ర మార్గంలోని వివాదాస్పద ప్రాంతాలకు భారీగా బలగాలను తరలిస్తున్నాయి. 2014లో హౌతీలు రాజధాని సనాతో పాటు దేశంలోని ఉత్తర ప్రాంతాలను ఆక్రమించడంతో యెమెన్‌లో అంతర్యుద్ధం ప్రారంభమైంది. అనంతరం 2015లో అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రభుత్వానికి మద్దతుగా సౌదీ అరేబియా నేతృత్వంలోని సంకీర్ణ దళాలు రంగంలోకి దిగాయి. అప్పటి నుంచి దేశంలో ఘర్షణలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్నాయి.

## అండమాన్‌లో అల్పపీడనం.. మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండం

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి వర్ష సూచన వెలువడింది. ఉత్తర అండమాన్, దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇది రానున్న రోజుల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని, దీని ప్రభావంతో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ప్రజలు, ముఖ్యంగా మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్తుల నిర్వహణ సంస్థ కథనం ప్రకారం, ప్రస్తుతం అండమాన్‌లో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం క్రమంగా బలపడనుంది. సోమవారం నాటికి ఇది వాయుగుండంగా, మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉంది. అనంతరం వాయవ్య దిశగా పయనించి, బుధవారం ఉదయానికి దక్షిణ ఒడిశా - ఉత్తరాంధ్ర తీరాలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో వాతావరణం మారనుంది. ఆదివారం నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై, పలుచోట్ల విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపింది. ముఖ్యంగా సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో రానున్న ఐదు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నందున మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. తీరప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి ముహూర్తం ఖరారు

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం తేదీ ఖరారైంది. ఈ ఏడాది సెప్టెంబర్ 25న, శుక్రవారం రోజున గణనాథుడిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రకటించింది. అనంత చతుర్దశి పర్వదినం సెప్టెంబర్ 25న రావడంతో, అదే రోజు నిమజ్జన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ సంవత్సరం ఖైరతాబాద్ వినాయకుడు "శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతి"గా భక్తులకు దర్శనమిస్తుండడం తెలిసిందే. ప్రతి ఏటా 11 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు, ఈసారి ఒక రోజు అదనంగా 12 రోజుల పాటు కొనసాగనుండటం విశేషం. దీంతో భక్తులకు స్వామి వారిని దర్శించుకునేందుకు అదనపు సమయం లభించనుంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే, ఈసారి కూడా భారీ ఏర్పాట్ల మధ్య మహాగణపతిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నిమజ్జనం తేదీ ఖరారు కావడంతో, భక్తులు మరియు నగర వాసులలో ఉత్సాహం నెలకొంది.

## సౌదీకి సాయం చేస్తే ఉక్కు పిడికిలితో బదులిస్తాం
## పాక్, టర్కీకి హౌతీల హెచ్చరిక

ఢిల్లీ: యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్.. పాకిస్థాన్, టర్కీ దేశాలకు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. సౌదీ అరేబియాకు మద్దతుగా సైనిక బలగాలను పంపినా లేదా ప్రత్యక్షంగా జోక్యం చేసుకున్నా 'ఉక్కు పిడికిలి'తో బదులిస్తామని స్పష్టం చేశారు. సౌదీ అరేబియా, పాకిస్థాన్, టర్కీ మధ్య ఇటీవల కుదిరిన త్రైపాక్షిక రక్షణ ఒప్పందం నేపథ్యంలో ఈ హెచ్చరికలు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను మరింత పెంచాయి. హౌతీ అన్సార్ అల్లా పొలిటికల్ బ్యూరో సభ్యుడు మహ్మద్ అల్-బుఖైతీ ఇటీవలి ఇంటర్వ్యూలలో ఈ హెచ్చరికలు చేశారు. "దేవుడి సాక్షిగా చెబుతున్నా.. ఒకవేళ పాకిస్థాన్, టర్కీ ఈ యుద్ధంలో జోక్యం చేసుకుంటే, మేము వారిపై ఉక్కు పిడికిలితో విరుచుకుపడతాం. సౌదీ అరేబియాకు బుద్ధి చెబుతున్నట్లే, ఆ రెండు దేశాలకు కూడా క్రమశిక్షణ నేర్పుతాం" అని వ్యాఖ్యానించారు. తాము సౌదీ నేతృత్వంలోని సైనిక చర్యలు, ఆర్థిక దిగ్బంధనానికి వ్యతిరేకంగా ఆత్మరక్షణ పోరాటమే చేస్తున్నామని బుఖైతీ పునరుద్ఘాటించారు. పాకిస్థాన్, టర్కీ ప్రభుత్వాలు ఈ వివాదంలో తటస్థంగా ఉండాలని, తమ సరిహద్దులకు సంబంధం లేని యుద్ధంలో తలదూర్చవద్దని ఆయన సూచించారు. ఆగస్టు 7న సౌదీ అరేబియా, పాకిస్థాన్, టర్కీలు "మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్"పై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం, మూడు దేశాల్లో ఏ ఒక్కరిపైన దాడి జరిగినా దానిని ముగ్గురిపై జరిగిన దాడిగా పరిగణిస్తారు. ఈ ఒప్పందం కింద సౌదీ భూభాగాన్ని రక్షించడానికి సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ అధికారులు ఇప్పటికే ప్రకటించారు. టర్కీ కూడా సౌదీకి అవసరమైన సైనిక, సాంకేతిక సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలిచ్చింది. సౌదీలోని ఇంధన వనరులు, ప్రధాన నగరాల సమీప ప్రాంతాలపై హౌతీలు డ్రోన్లు, క్షిపణులతో దాడులు తీవ్రతరం చేసిన తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అయితే, ఈ కొత్త రక్షణ ఒప్పందం కింద విదేశీ బలగాలను యెమెన్‌లో మోహరించినట్లు ఇంకా అధికారికంగా ధ్రువీకరణ కాలేదు.

## దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలి

వనపర్తి జిల్లా: కాంగ్రెస్ నేతలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని.. దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలన్నారు. శనివారం ఆయన వనపర్తి నియోజకవర్గం పెబ్బేరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కరెంటు కోతలతో రైతులు అల్లాడుతున్నారని.. రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోమంటూ తేల్చి చెప్పారు. "ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదన్న కేటీఆర్.. నీళ్లు ఇవ్వకపోతే గల్లా పట్టుకుని అడుగుతామన్నారు. తాము తప్పు చేశామని తేలితే చర్యలు తీసుకోండి.. అక్రమాలు జరిగితే ప్రజలకు చూపించి యాక్షన్ తీసుకోవాలన్నారు. రైతులు విద్యుత్, సాగునీటి కష్టాలు చెప్పుకున్నారు.. ప్రకృతి కావాల్సినన్ని నీళ్ళు ఇచ్చినా రైతులకు సాగునీరు లేదు" అని కేటీఆర్ పేర్కొన్నారు. "ఉమ్మడి రాష్ట్రంలో ఏడు మెగా వాట్ల సామర్థ్యం ఉండేది. 24 వేల మెగా వాట్లకు విద్యుత్ సామర్థ్యం పెంచినం. అత్యల్పంగా కృష్ణా నీళ్లను తెలంగాణ వాడుకుంది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ముప్పై శాతం కంటే ఎక్కువ నీళ్లు వాడుకున్నాం. పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చినం. ఏడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. వరద వస్తుందంటే వెంటనే నీళ్లు మళ్లించే వాళ్లం. ..చెక్ డ్యామ్‌లు, చెరువులు నింపి పాలమూరులో నీళ్లు ఇచ్చాం. రెండు సబ్ స్టేషన్‌లకు రైతులతో కలిసి వెళ్ళాం. అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారు. ఆరు గంటలకు మించి విద్యుత్ సరఫరా కావట్లేదని రైతులు చెప్తున్నారు. లో వోల్టేజ్, తరచూ కట్ చేయడంతో మోటార్లు కాలిపోతున్నాయని అంటున్నారు. నీళ్లు, కరెంట్ ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇవ్వలేకపోతుంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విద్యుత్ కష్టాలు, తాగునీటి కష్టాలు ఉన్నాయని చెప్తున్నారు. అన్ని ఉన్నప్పటికీ ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్ ఉంది" అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏపీలో 9 కొత్త రైల్వే లైన్లు.. పోర్టులకు పెరగనున్న కనెక్టివిటీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే నెట్‌వర్క్‌ను గణనీయంగా విస్తరించే లక్ష్యంతో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ భారీ కార్యాచరణను సిద్ధం చేసింది. రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాలను అనుసంధానిస్తూ, ముఖ్యంగా ప్రధాన ఓడరేవులను కలుపుతూ మొత్తం 9 కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించింది. మధ్య, పశ్చిమ భారతదేశంలోని తెలంగాణ, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని పోర్టులకు నేరుగా కనెక్టివిటీని పెంచడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన ఉద్దేశం. దీనివల్ల ప్రయాణ దూరంతో పాటు సరుకు రవాణా వ్యయం కూడా గణనీయంగా తగ్గనుంది. రాయలసీమ, దక్షిణ ప్రాంతాల నుంచి ఓడరేవులకు అనుసంధానాన్ని మెరుగుపరచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా 120 కిలోమీటర్ల పొడవైన రాజంపేట - నెల్లూరు రైల్వే లైన్‌ను ప్రతిపాదించారు. ఇది రాయలసీమ, కర్ణాటక ప్రాంతాల నుంచి కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులకు నేరుగా రవాణా సౌకర్యాన్ని కల్పిస్తుంది. అలాగే, 41.5 కిలోమీటర్ల మేర గూడూరు - దుగరాజపట్నం పోర్టు లైన్‌కు సంబంధించి తుది లొకేషన్ సర్వే ప్రక్రియ కొనసాగుతోంది. 88.3 కిలోమీటర్ల పుత్తూరు - అత్తిపట్టు మార్గం చెన్నై ఓడరేవులకు దూరాన్ని తగ్గిస్తుండగా, దీనికి సంబంధించిన డీపీఆర్ ప్రస్తుతం సిద్ధమవుతోంది. ఉత్తరాంధ్ర, ఏజెన్సీ ప్రాంతాల కనెక్టివిటీకి కూడా రైల్వే శాఖ ప్రాధాన్యమిచ్చింది. 150 కిలోమీటర్ల మేర ప్రతిపాదించిన చింతూరు - సామర్లకోట రైల్వే లైన్ ద్వారా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కాకినాడ పోర్టుతో నేరుగా సంబంధం ఏర్పడుతుంది. అదేవిధంగా, ఇప్పటికే మంజూరైన ఒడిశాలోని తెరుబాలి - గుణుపూర్ (73.6 కి.మీ) లైన్ ములపేట పోర్టుకు సరుకు రవాణాను మరింత సులభతరం చేయనుంది. వీటితో పాటు, తెలంగాణ నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలానికి రైలు మార్గాన్ని అందుబాటులోకి తెచ్చేలా 290 కిలోమీటర్ల పొడవైన సికింద్రాబాద్ - శ్రీశైలం - మార్కాపురం లైన్ కూడా ప్రతిపాదనల్లో ఉంది. గద్వాల - మాచర్ల (184.2 కి.మీ), దొనకొండ - ఒంగోలు (119.6 కి.మీ), దూపాడు - బేతంచెర్ల (53.9 కి.మీ) లైన్లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఈ మార్గాలు దొనకొండ, ఓర్వకల్ పారిశ్రామిక ప్రాంతాలను ఓడరేవులతో అనుసంధానిస్తాయి. ఈ ప్రాజెక్టులు పట్టాలెక్కితే రాష్ట్ర వాణిజ్య, ఆర్థిక రంగాలు సరికొత్త పుంతలు తొక్కుతాయని భావిస్తున్నారు.

# వికసిత్ భారత్‌లో తెలంగాణ కీలకం..

న్యూఢిల్లీ: తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఇకపై కేవలం ప్రభుత్వ రుణాలపైనే ఆధారపడే పాత విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూర్చుకొనే విధానంలో కచ్చితమైన మార్పు రావాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో శనివారం జరిగిన 'వికసిత్ భారత్ దిశగా దేశ ప్రయాణానికి ఆర్థిక వనరుల సమీకరణ'సదస్సులో తెలంగాణ నుంచి భట్టి విక్రమార్కతోపాటు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, ఇతర కీలక ప్రాజెక్టుల కోసం ఇకపై ప్రైవేటు పెట్టుబడులు, సంస్థాగత నిధులు, సావరిన్ ఫండ్స్‌ను భారీగా సమీకరించే నమూనా వైపు రాష్ట్రం దృష్టి సారిస్తోందని చెప్పారు. ప్రాజెక్టుల్లో పెట్టుబడిదారుల రిస్?కను తగ్గించడానికి, వయబిలిటీ గ్యాప్ పూడ్చడానికి ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగిస్తామన్నారు. ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్యాలు (పీపీపీ), గ్రీన్ బాండ్లు, బ్లెండెడ్ ఫైనాన్స్ మార్గాలను మరింత బలోపేతం చేస్తామని భట్టి వివరించారు.

వికసిత్ భారత్‌లో తెలంగాణ కీలకం..

దేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సాగుతున్న వికసిత్ భారత్ ప్రయాణంలో తెలంగాణ కీలక భూమిక పోషిస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 2025--26 నాటికి తెలంగాణ జీఎస్‌డీపీ రూ. 17.82 లక్షల కోట్లకు చేరిందన్నారు. ప్రస్తుత ధరల ప్రకారం ఇది 10.7 శాతం వృద్ధి అని.. స్థిర ధరల ప్రకారం వాస్తవ జీఎస్‌డీపీ వృద్ధి 8.5 శాతంగా అంచనా వేశామని తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం జాతీయ సగటు రూ. 2,19,575తో పోలిస్తే దాదాపు రెండింతలు ఎక్కువగా ఉండి రూ. 4,18,931కి చేరిందని భట్టి గుర్తుచేశారు. ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను ప్రస్తుతం ఉన్న 5 శాతం నుంచి 10 శాతానికి పెంచడమే లక్ష్యమని వివరించారు. రాష్ట్ర సమతుల్య అభివృద్ధి కోసమే క్యూర్, ప్యూర్, రేర్ అనే ప్రత్యేక నమూనాను అమలు చేస్తున్నట్లు భట్టి వివరించారు. అలాగే దేశంలోనే తొలి నెట్--జీరో, ఏఐ ఆధారిత గ్రీన్ మెగాసిటీగా 30 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని భట్టి వెల్లడించారు.

### యువతే తెలంగాణ అసలైన బలం...

రాష్ట్ర యువతే తెలంగాణ అసలైన బలమని భట్టి పేర్కొన్నారు. ఉన్నత విద్యకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించేందుకు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. సామాజిక భద్రత, మెరుగైన వైద్యం, మహిళా సాధికారతతో కూడిన సమ్మిళిత అభివృద్ధే రాష్ట్ర విధానమని భట్టి వివరించారు.

## జగన్ డిమాండ్ చేసిన మరుసటి రోజే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన

విజయవాడ: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జారీ చేసిన అల్టిమేటం నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలో కదలిక కనిపించింది. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, కరువు మండలాలను ప్రకటించాలని జగన్ డిమాండ్ చేసిన మరుసటి రోజే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై అధికారులతో సమీక్షించిన సీఎం.. అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించనున్నట్లు శనివారం స్వయంగా వెల్లడించారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు, రైతుల సమస్యలు, సాగునీటి కొరత, వ్యవసాయ సంక్షోభంపై వైఎస్ జగన్ ఈ నెల 17న పార్టీ నేతలతో సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల అధ్యక్షులు, రీజనల్ కోఆర్డినేటర్లతో జరిగిన ఈ సమీక్షలో రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. కరువు మండలాలను ప్రకటించకపోతే ఉద్యమిస్తామని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు.

వైఎస్ జగన్ ఫైర్

రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, సాగునీటి కొరత, వ్యవసాయ సంక్షోభంపై జగన్ సమీక్షించారు. కరువు కాలంలో రైతులను ప్రభుత్వం గాలికొదిలేసిందని ఆరోపించారు. ఎల్‌నినో కంటే 'ఎల్లో నినో'తోనే రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోందంటూ చంద్రబాబు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జూన్ నుంచి వర్షపాతం లోటు కొనసాగుతున్నప్పటికీ కరువు మండలాలను ప్రకటించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణంతో పోలిస్తే సాగు గణనీయంగా తగ్గిందని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు.

చంద్రబాబు ప్రకటన

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై అధికారులు సమర్పించిన నివేదికలను పరిశీలించారు. సెప్టెంబర్ 24 నాటికి జిల్లా స్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సెప్టెంబర్ 29 నాటికి రాష్ట్రస్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించాలని సూచించారు. రాష్ట్రంలో 513 మండలాల్లో కరువు ఛాయలు ఉన్నట్లు అధికారుల నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. పంటల పరిస్థితి, వర్షపాతం లోటు, సాగునీటి లభ్యత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కరువు మండలాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నారు.

హైరిస్క్ కేటగిరీలో 1,357 ఆర్ఎస్‌కేలు

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ పరిస్థితులపై ప్రభుత్వం రిస్క్ ఆధారిత అంచనాలు చేపట్టింది. 1,357 రైతు సేవా కేంద్రాల పరిధిలో పంటలను హైరిస్క్ కేటగిరీలో గుర్తించినట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఖరీఫ్‌లో వర్షపాతం లోటు నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు పంటల పరిస్థితిని అంచనా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

### తాగునీటి సమస్యపైనా సమీక్ష

ఇదిలా ఉండగా.. సాగుతో పాటు తాగు నీటి విషయంలోనూ జగన్ వార్నింగ్ పని చేసింది. విశాఖపట్నంలో తాగునీటి సమస్యపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని కరువు పరిస్థితులతో పాటు తాగునీరు, సాగునీటి లభ్యతపై కూడా అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

## మీ ఆస్తులు.. మా ఆస్తులపై విచారణకు సిద్ధమా?

మోటకొండూరు: కాంగ్రెస్ పాలన వల్ల ఎవరికీ లాభం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఎవరికైనా ఇచ్చారా? 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇచ్చారా?" అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఆపేశారని విమర్శించారు. యాదాద్రి జిల్లా మోటకొండూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి, వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. సాధారణ యువతకు లబ్ధి చేకూరలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క కాల్వ కూడా తవ్వలేదని ఆక్షేపించారు. " కాంగ్రెస్ నేతలు చేస్తున్న భూ కబ్జాపై మాట్లాడినందుకే మాపై దాడి చేశారు. మీ ఆస్తులు, మా ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా? ఇక్కడ యాత్రలు చేయడం కాదు.. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ఎంపీలు ఢిల్లీలో కొట్లాడాలి. మీ యాత్రలు రేవంత్‌రెడ్డి ఇంటికి చేయండి" అని హరీశ్‌రావు అన్నారు.

తెలంగాణలో పోలీసు వ్యవస్థ బతికే ఉందా?: ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

కాంగ్రెస్ నేతలు ప్రైవేటు ఆస్తులపై దాడులు చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు. తెలంగాణలో పోలీసు వ్యవస్థ బతికే ఉందా?అని ప్రశ్నించారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు భూముల పరిశీలనకు వెళ్లడంపై ఆయన మండిపడ్డారు. దాడులు చేస్తామన్నవారిని బందోబస్తుతో పంపిస్తున్నారని, తాము నిరసన చేస్తామంటే ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వడం లేదని ఆక్షేపించారు. ఫాంహౌస్‌ల చుట్టూ తిరుగుతున్న వారిని పోలీసులు ఎందుకు అడ్డుకోవట్లేదని ప్రశ్నించారు.

## పిఠాపురంలో రూ. 1,500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్



అమరావతి: ఏపీ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిఠాపురాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, సుమారు రూ. 1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. పర్యటనలో భాగంగా సోమవారం, రూ. 9.59 కోట్లతో ఆధునికీకరించిన నాగులాపల్లి సమగ్ర రక్షిత తాగునీటి పథకాన్ని పవన్ కళ్యాణ్ ప్రజలకు అంకితం చేయనున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ పథకం ద్వారా చివరి గ్రామాలకు నీరు అందడం లేదన్న సమస్యకు ఈ ఆధునికీకరణతో పరిష్కారం లభించనుంది. దీని ద్వారా 52 ఆవాసాల్లోని సుమారు 97 వేల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీంతో పాటు, పిఠాపురం పట్టణంలో ఆహ్లాదకర వాతావరణం కోసం ఏర్పాటు చేసిన 'పీఠికాపుర వనం', చందుర్తి-తాటిపర్తి బీటీ రోడ్డును కూడా ఆయన ప్రారంభించనున్నారు. మంగళవారం నిర్వహించే బహిరంగ సభలో నియోజకవర్గ రూపురేఖలు మార్చే కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. పిఠాపురం ప్రజల చిరకాల వాంఛ అయిన రూ. 200 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్, రూ. 118 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జి, రూ. 323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి భారీ పనులకు ఆయన శ్రీకారం చుడతారు. వీటితో పాటు జల్ జీవన్ మిషన్, అమృత్ 2.0 పథకాల కింద పలు తాగునీటి ప్రాజెక్టులకు కూడా పచ్చజెండా ఊపనున్నారు. ఈ అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలకు కూడా పవన్ ప్రాధాన్యత ఇస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలను అందజేయనున్నారు. ఉప్పాడ తీరప్రాంత మత్స్యకారులకు ఆధునిక లైఫ్ జాకెట్లు, డ్రై ఫిష్ యూనిట్లు, ఐస్ బాక్సులతో కూడిన మోటార్ సైకిళ్లను పంపిణీ చేసి వారి జీవనోపాధికి భరోసా కల్పించనున్నారు. అదేవిధంగా, 89 మంది లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ పట్టాలు అందించి వారి భూములపై హక్కులు కల్పించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటన ద్వారా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పవన్ కళ్యాణ్ పటిష్ఠమైన పునాదులు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది



హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఆ భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఏఏఐ) అప్పగించినట్లు తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు ఒక నూతన ముఖద్వారమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

మూడు ప్యాకేజీల్లో పనులు

విమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది. మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రన్‌వే, పార్కింగ్, డ్రైనేజీ వ్యవస్థల పనులు ఉంటాయి. మూడో ప్యాకేజీలో భాగంగా రూ. 213.59 కోట్ల అంచనా వ్యయంతో టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్, పవర్ సబ్‌స్టేషన్లను నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన టెండర్లను నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

## 1978 నుంచి జారీ చేసిన ఇంటర్ సర్టిఫికెట్లను డిజిటలైజ్ చేయాలి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యారంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా వైవిధ్యమైన సంస్కరణలకు తెరలేపారు. ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధ్యక్షతన జరిగిన ఇంటర్ బోర్డు 78వ పాలకవర్గ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకుంటూ అనేక కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేశారు. నకిలీ సర్టిఫికెట్ల అక్రమాలకు శాశ్వతంగా ముగింపు పలకాలనే దృఢ సంకల్పంతో 1978 నుంచి జారీ చేసిన ఇంటర్మీడియట్ విద్యార్హత పత్రాలన్నింటినీ సమగ్రంగా డిజిటలైజ్ చేయాలని ప్రతిపాదించారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు ఈ రికార్డులను అత్యాధునిక 'బ్లాక్‌చైన్ టెక్నాలజీ'తో అనుసంధానించనున్నారు. విద్యా పునర్నిర్మాణంతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి తీపి కబురు అందిస్తూ వారి పదవీ విరమణ వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ తుది తీర్మానం చేశారు. దీనికితోడు పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేసే క్రమంలో ఇన్విజిలేటర్లు, మూల్యాంకనదారుల శ్రమను గుర్తించి వారు అందుకునే భత్యాలను ఏకంగా 25 శాతం వరకు పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. పరీక్షల్లో విద్యార్థుల సౌకర్యార్థం థియరీ సబ్జెక్టులకు 32 పేజీల బుక్‌లెట్లను అందించనున్నారు. మూల్యాంకనంలో ఏమాత్రం అలసత్వం వహించినా లేదా తీవ్రమైన తప్పులకు పాల్పడినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది.

## తెలంగాణకు భారీ వర్ష సూచన..
## మూడు రోజులు అప్రమత్తం



హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉండటంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని ఆదివారం విడుదల చేసిన బులెటిన్‌లో స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే, ఆది, సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం ఉదయం ఉత్తర అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం, పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ఇది సోమవారం (సెప్టెంబర్ 21) నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా, మంగళవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. బుధవారం ఉదయానికి ఈ వాయుగుండం ఉత్తర ఆంధ్రప్రదేశ్-దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలోకి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో సెప్టెంబర్ 24న తెలంగాణలోని మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ ప్రత్యేకంగా హెచ్చరించింది. అలాగే ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల సహా మరికొన్ని జిల్లాల్లో గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇదిలా ఉండగా, దక్షిణ కోస్తాంధ్ర, దాని పరిసర పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ కేంద్రం వివరించింది. గడిచిన 24 గంటల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో అత్యధికంగా 13.9 సెం.మీ., ములుగు జిల్లా ఏటూరునాగారంలో 10.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది. తాజా హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం: హరీశ్ రావు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని, రాష్ట్రంలో లేని కరవును సృష్టిస్తోందని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేలన్నీ కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు. "అవకాశం ఉన్నప్పటికీ విద్యుదుత్పత్తి చేయకుండా బొగ్గు కొరత అనే సాకుతో కరెంట్ కోతలు విధిస్తున్నారు. కేసీఆర్ గారి హయాంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే.. ఇప్పుడు కేవలం 6-7 గంటల నాణ్యత లేని విద్యుత్ మాత్రమే వస్తోంది. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. కృష్ణా నదిలో నీళు ్లన్నా కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి లిఫ్టులను ఆన్ చేయడం లేదు," అని హరీశ్ రావు మండిపడ్డారు. మూడు పంటల నుంచి రైతుబంధు నిధులు విడుదల చేయలేదని, కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఆపలేదని గుర్తుచేశారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిపై ప్రమాణం చేసి కూడా సీఎం రేవంత్ రెడ్డి దేవుణ్ని మోసం చేశారని ఆరోపించారు. బాండ్ పేపర్లపై ఇచ్చిన 420 హామీలు, గొర్రెల పంపిణీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ఊసే లేదని విమర్శించారు. తనను ప్రశ్నించినందుకు పిట్ట బెదిరింపులకు పాల్పడితే భయపడేది లేదని, ఆయన సంగతి చూస్తామని హెచ్చరించారు. "కేసీఆర్‌పై బురద చల్లితే రైతులకు న్యాయం జరగదు. పాలించడం చేతకాకపోతే నుదుటిపై 'నామమ్' రాసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని హరీశ్ రావు హితవు పలికారు.

## విక్కుర్తిని అభినందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు
## వినాయక నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న విక్కుర్తి



అవనిగడ్డ సెప్టెంబర్ 20 :వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.అవనిగడ్డ ఒకటో వార్డు సింహాద్రి కాలనీలో నిమజ్జనానికి బయలుదేరిన వినాయకుడి ఊరేగింపును విక్కుర్తి శ్రీనివాసరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ కాలనీలోని వినాయకుని మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అవనిగడ్డ రెండో వార్డులో అంకాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద, బీసీ కాలనీలో నిర్వహించిన వినాయక నిమజ్జన ఊరేగింపులను విక్కుర్తి శ్రీనివాసరావు ప్రారంభించారు. భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే అవనిగడ్డ గుర్రపు చెరువు వద్ద నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఘంటశాల మండలం శ్రీకాకుళం గ్రామంలోని విఘ్నేశ్వర ఆలయం వద్ద నిర్వహించిన అన్నసమారాధనలోనూ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విక్కుర్తి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని విక్కుర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

## మండలి వెంకట్రామ్ ప్రత్యేక పూజలు
## బీసీ కాలనీలో గణనాధుని నవరాత్రుల ఉత్సవాలు



అవనిగడ్డ సెప్టెంబర్ 20 అవనిగడ్డ రెండో వార్డు బీసీ కాలనీలో గణపతి నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. కమిటీ ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఆదివారం నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి గణనాధుని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు వీ.వినాయక్, ఎస్.భాషీద్, కే.శివ, ఎం.దుర్గారావు, వీ.నానాజీ, జే.రాంబాబు, కే.వెంకటేశ్వరావు, ఏ.నాగరాజు. సీహెచ్.సుధీర్ స్వాగతం పలికి సత్కరించారు.

## రాయపూడి ని పరామర్శిస్తున్న జనసేనకులు
## రాయపూడి త్వరగా కోలుకోవాలి



అవనిగడ్డ సెప్టెంబర్ 20 ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు ఆరోగ్య పరిస్థితి బాగోనందున ఇటీవల విజయవాడ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చినట్లు తెలుసుకొని ఆదివారం పలువురు రాయపూడిని పరామర్శించారు కోడూరు పట్టణ అధ్యక్షులు తోట రాంబాబు కృష్ణ కోపరేటివ్ బ్యాంక్ కోడూరు సొసైటీ అధ్యక్షులు పోత బోయిన కరుణాకర్ పోత బోయిన సాయిబాబు కాగిత రామారావు అప్పిగట్ల వినోద్ వారి మిత్రబృందం రాయపూడి ఇంటికి విచ్చేసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకొని ప్రజలకు సేవలు అందించాలని కోరారు. వారితోపాటు మాజీ శాసనసభ్యులు అంబటి శ్రీహరిబాబు మాదివాడ వెంకటకృష్ణారావు మోపిదేవి ద్వారకానాథ్ వారి కుమారులు సాయి రాయపూడి గురువుగారైన అన్నపురెడ్డి నాగ చెంచయ్య పలు పలువురు రాయపూడిని పరామర్శించిన వారిలో ఉన్నారు ఈ సందర్భంగా రాయపూడి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కురుస్తున్న వాన జలమైమైన రహదారి
## రైతులకు ఊరటనిచ్చిన వర్షం



అవనిగడ్డ సెప్టెంబర్ 20గత గత నాలుగు రోజులుగా పంట కాలవల వెంబడి సాగునీరు పూర్తిస్థాయిలో రాక రైతులు ఇబ్బంది పడుతున్నారు ఈ తరుణంలోనే ఎండలు కూడా రోహిణి కార్తిని మించి ఎండలు వేయడంతో ఇటీవల వేసిన నాట్లు చావు దశకు చేరుకుంటున్నాయి ఈ తరుణంలో ఆదివారం మధ్యాహ్నం 40 నిమిషముల పాటు గుండెపోత వర్షం దివిసీమలో కురిసింది ఈ వర్షంతో ప్రాంతాలన్నీ జలమయం



కాగా ప్రధాన రహదారులు సైతం తటాకాలను తలపించాయి పంట పొలాలలో మీరు సమృద్ధిగా రావడంతో రైతులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు ఈ విధంగా వారానికి ఒక్కసారైనా వర్షం కురిస్తే ఈ సంవత్సరానికి గరీఫ్ గట్టెక్కినట్లేనని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పామర్రులో వైభవంగా గణేశ్ నిమజ్జనోత్సవం..

### ప్రశాంతంగా ముగిసిన వేడుకలు

పామర్రు పామర్రు మండల కేంద్రంలో గణనాథుల నిమజ్జన వేడుకలు ఆదివారం కన్నులపండువగా నిర్వహించారు. నవరాత్రులు ప్రత్యేక పూజలందుకున్న వినాయక విగ్రహాల నిమజ్జన శోభాయాత్ర భక్తుల కోలాహలం, మంగళవాయిద్యాల, తీన్మార్ డబ్బులు డిజె సౌండ్ సిస్టం నడుమ సాగింది. నిమజ్జన ప్రక్రియ అంతా ప్రశాంత వాతావరణంలో ముగిసేలా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై)కె.శ్రీనివాస్ ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఎలాంటి ఘర్షణలు లేదా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జన ప్రాంతాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్సై స్వయంగా కొండిపూరు రోడ్డులోని నిమజ్జన ఘాట్ వద్ద, క్షేత్రస్థాయిలో ఉంటూ ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, యువత అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. వేడుకలు ప్రశాంతంగా ముగియడానికి సహకరించిన భక్తులకు, ఉత్సవ కమిటీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



### అందర్నీ ఆకట్టుకున్న బాల గణేష్ నిమజ్జనం



స్థానిక పద్దెనిమిదో వార్డులో చిన్నారులు దాచుకున్న నగదుతో ఏర్పాటు చేసిన బాల గణేష్ నిమజ్జనా కార్యక్రమం అందర్నీ ఆకర్షించడంతోపాటు మరో కొన్ని విగ్రహాల నిమజ్జనానికి వారు ఏర్పాటు చేసిన క్రేన్ దోహదపడింది. ఈ బాల గణేష్ మందిరం నందు నిర్వహించిన లడ్డు వేలం పాట లో తాడిశెట్టి గాత్రిక్ నాగసాహెత్, రూ, 24వేలు, పెనుమాల తేజస్విని రూ, 11వేలు, తోట దర్శిణి రూ 11వందల రూపాయలు కి దక్కించుకున్నారు వారిని నిర్వాహకులు అయినా తాడిశెట్టి బాల వెంకటపూర్ణేష్ తాడిశెట్టి సత్య తేజ శ్రీనివాస్, కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు.



అనంతరం తీన్మార్ డప్పుల మధ్య విగ్రహం ఉత్సవ ఊరేగింపుపురవీధుల నిర్వహించి స్థానిక ఉండిపొర్రు రోడ్డు వద్దగల రేవులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రేన్ ద్వారా నిమజ్జనం గావించారు. చిన్నారులు భక్తి భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం పట్ల పలువురు ప్రముఖులు మేధావులు నుంచి ప్రశంసలు అందుకున్నారు.



## ఊరేగింపుగా వెళుతున్న రెండవ వార్డు జనాలు

ఊరేగుతున్న గణనాథుడు

గణనాయకునికి కొబ్బరికాయ కొట్టి ఊరేగింపు ప్రారంభిస్తున్న రాజబాబు



అవనిగడ్డ సెప్టెంబర్ 20 అవనిగడ్డలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు ఆదివారం ఆయా కమిటీ సభ్యులు కృష్ణానదిలో భారీ స్థాయిలో గణనాథులను నిమజ్జనం చేశారు అవనిగడ్డ రెండవ వార్డులో తో పాటు పలు ప్రాంతాలలో సవితి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథులకు



తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక వాహనంపై ఊరేగింపుగా గణనాథుని ఏర్పాటు చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు 5వ వార్డులోూణ ట్యూషన్ నిర్వాహకులు శ్రీనివాస్, విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతికి యువ నాయకులు మండలి రాజా ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన ఉత్సవాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు రాజాను సత్కరించారు. వీటితోపాటు పలు చోట్ల అన్న సంతర్పణ కార్యక్రమాలను ప్రారంభించి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్నేసుని ఊరేగింపులతో అవనిగడ్డ కోలాహలంగా మారగా ఆధ్యాత్మికత వెల్లి విరిసింది.

## అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో షేక్ గౌస్




విజయవాడ,సెప్టెంబర్ 20, టీడీపీ నాయకుడిగా పరిచయమున్న షేక్ గౌస్ తాజాగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. పార్టీ అధిష్టానం ఆయనను నందిగామ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించినట్లు గౌస్ తెలిపారు. గత కొంతకాలంగా టీడీపీలో తనకు సరైన గుర్తింపు లభించకపోవడంతో రాజకీయంగా మౌనంగా ఉన్నానని పేర్కొన్నారు.ఇటీవల షేక్ గౌస్ వైసీపీలో చేరుతారనే ప్రచారం జరిగినప్పటికీ, ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరడంతో ఆ ప్రచారానికి తెరపడినట్లయింది.ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ, టీడీపీలో చాలా కాలంగా పనిచేసినప్పటికీ తనకు ఆశించిన స్థాయిలో గుర్తింపు లభించలేదని తెలిపారు. ప్రస్తుతం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున నందిగామలో రాజకీయ కార్యకలాపాలను విస్తరించేందుకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు.రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నందిగామ మున్సిపాలిటీలోని 32 వార్డుల్లోనూ అభ్యర్థులను బరిలోకి దించేందుకు సిద్ధంగా ఉన్నామని గౌస్ తెలిపారు. ఆయా వార్డుల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు తనను సంప్రదించాలని, కొత్త వారికి కూడా అవకాశం కల్పిస్తామని చెప్పారు.అలాగే పార్టీ తరఫున మున్సిపల్ చైర్మన్ పదవికి పోటీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని షేక్ గౌస్ వెల్లడించారు.

## మంత్రి నారా లోకేష్ పర్యటన
## భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ..

రాప్తాడులో పలు ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ జగదీష్..

అన్ని విభాగాలతో సమన్వయం ఏర్పాటు చేస్తున్నామన్న సునీత, శ్రీరామ్.



రాప్తాడు సెప్టెంబర్ 20, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాప్తాడు పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ జగదీష్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 22న ఎన్టీఆర్, పరిటాల రవి కాంశ్య విగ్రహాల ఆవిష్కరణకు మంత్రి నారా లోకేష్ రానున్నారు. ఈ నేపథ్యంలోజిల్లా ఎస్పీ జగదీష్ రాప్తాడులోని పలు ప్రాంతాలను పరిశీలించారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎంఎస్ రాజులతో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. విగ్రహాల ఆవిష్కరణ, కార్యకర్తల సమావేశ ప్రాంగణం, భోజన ఏర్పాటు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. మంత్రి పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కార్యక్రమానికి భారీగా ప్రజలు, పార్టీ శ్రేణులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రాకపోకలకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, ఎమ్.ఎస్.రాజు మాట్లాడుతూ విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవాన్ని దిగ్విజయం చేసేందుకు అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా కార్యకర్తలు, అభిమానులు తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు..

## .బిజెపి పార్టీ కార్యకర్తలు భారత సైనికులతో సమానం

అన్ని ఎన్నికల్లోను బిజెపి పార్టీ పోటీ చేస్తోంది

జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్.



దేశ సరిహద్దుల్లో భారత సైనికులు దేశ రక్షణ కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధపడతారో, అలాగే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కూడా సైనికులతో సమానంగా ప్రజల రక్షణ కోసం పనిచేస్తారని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో బిజెపి పార్టీలోకి 150 కుటుంబాలు ఎస్సార్ పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో చేరిక జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపిలో త్వరలో జరగబోయే ప్రతి ఎన్నికల్లో బీజేపీ పోటీలో ఉంటుందన్నారు. సోమందేపల్లి లో యువ నాయకుడు ఎస్ ఆర్ పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో 150 కుటుంబాలు బీజేపీ లోకి చేరడం సంతోషంగా ఉందన్నారు. పార్థ బీజేపీ లోకి చేరాక చాలామంది బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, పార్థ లాంటి యువకుడు బీజేపీ కి అవసరమన్నారు. త్వరలో జరిగే ప్రతి ఎన్నికల్లో బీజేపీ పోటీలో ఉంటుందని, కూటమి ప్రభుత్వంతో కలిసి అన్ని చోట్ల గెలుపు కి కృషి చేస్తామని, బీజేపీ పార్టీ బలోపేతానికి పాటు పడతామన్నారు. మున్సిపల్, జడ్పిటిసి ఎంపిటిసి, స్థానిక వార్డ్ మెంబర్ నుండి పోటీ చేయడానికి ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని గెలుపొందె స్థానాలలో బిజెపి పార్టీ అభ్యర్థిని నిర్ణయించడం జరుగుతుందని అందుకు జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటి నుండే పార్థసారథి ఆధ్వర్యంలో సోమందేపల్లి మండలం అన్ని ఎన్నికల్లో పోటీ అభ్యర్థులు ముందుకు రావాలని సూచించారు. పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని రక్షించడానికి సైనికులు బార్డర్లో ఏ విధంగా కష్టపడతారు అదేవిధంగా గ్రామాలలో బిజెపి పార్టీ కార్యకర్తలు కూడా పార్టీ రక్షణ కోసం ప్రజల అభివృద్ధి కోసం పాటుపడతారని మనమంతా ఒకే కుటుంబమని తెలియజేశారు. ప్రతి కార్యకర్తకు తాము అండగా ఉంటామని అభివృద్ధి కోసం అహర్నిషల కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మంజునాథ్, మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్, నిమ్మకాయల ప్రసాద్, పల్లె భాస్కర్, సురేష్ బాబు, తదితర బిజెపి పార్టీ నూతనంగా చేరిన మహిళలు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఉన్నారన్నారు.

## అమెరికా ఆధిపత్య యుద్ధో న్మా దానికి వ్యతిరేకంగా షాహిద్ భగ త్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం.

--- పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పి.రామకృష్ణ....

---పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి.....



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 0 )అమెరికా ఆధిపత్యయుద్ధోన్మాదా నికి వ్యతిరేకంగా షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని సె ప్టెంబర్ 22 నుండి 28 వరకు జ యంతి కార్యక్రమాలు విస్తృతం గా జరపాలని, పిడిఎస్ యు, పి వై ఎల్, పి ఓ డబ్ల్యు, సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో పిడిఎస్ యు పి వై ఎల్, పి ఓ డబ్ల్యు,సంఘాల ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగిం ది. ఈ సమావేశంలో ప్రస్తుత అం తర్జాతీయ పరిణామాలు, సామ్రా జ్యవాద ఆధిపత్య ధోరణులు, యుద్ధాల వల్ల ప్రజలపై పడుతు న్న ప్రభావం తదితర అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ, పి ఓ డబ్ల్యు, రా ష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి మాట్లా డుతూ..... ప్రపంచంలో ఆధిప త్యం కోసం సాగుతున్న యుద్ధో న్మాద ధోరణులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులు ఐక్యంగా నిలవాలని నాయకులు అన్నారు. యుద్ధాల వల్ల సామా న్య ప్రజలు తీవ్రంగా నష్టపోతు న్నారని, ప్రపంచ శాంతి కోసం ప్ర జల ఉద్యమాలను బలోపేతం చే యాల్సిన అవసరం ఉందన్నారు.షాహిద్ భగత్ సింగ్ జీవితం, ఆ యన చూపిన ధైర్యం, సామాజిక మార్పు కోసం సాగించిన పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగ తీ సుకోవాలని పిలుపునిచ్చారు. వి ద్యార్థులు, యువత, మహిళలు ప్రజా సమస్యలపై చైతన్యవంతు లై ప్రజాస్వామ్య హక్కుల పరిరక్ష ణకు ముందుకు రావాలని కోరా రు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యదర్శి మహేష్, పి వై ఎల్ అధ్యక్షులు ప్రతాప్, జిల్లా కా ర్యదర్శి సిద్దు, ఉపాధ్యక్షులు అం జి, జిల్లా నాయకులు కృష్ణ, శ్రీహ రి, పృధ్విరాజ్, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య తది తరులు పాల్గొన్నారు.

## మక్తల్ మండల నూతన ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) ఏకగ్రీవ ఎన్నిక ..

అధ్యక్షుడిగా మామిళ్ల పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి గా రాజు పెయింటర్ ...

అభినందించిన సలహాదారులు అంజన్ ప్రసాద్, దేవసూగురు సురేందర్, బాల్ రాజ్ ...



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 20:మక్తల్ మండల నూతన ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) కమిటీని ఆదివారం సీనియర్ జర్నలిస్టులు, సలహాదారులు అంజన్ ప్రసాద్ (దిశ), దేవసూగూరు సురేందర్ ( ఆంధ్ర జ్యోతి), మద్వార్ బాల్ రాజ్ (సాక్షి ) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలో ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) అధ్యక్షులుగా మామిళ్ళ పృథ్వీరాజ్ (సత్యవార్త పత్రిక) , ప్రధాన కార్యదర్శిగా రాజు పెయింటర్ (తెలుగు ప్రభ), గౌరవ అధ్యక్షులుగా ఎల్లారెడ్డి(వెలుగు)ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సురేష్ గౌడ్(మన తెలంగాణ), రఘు (వార్త) కోశాధికారిగా గోవింద్ (సూర్య), కార్యదర్శులుగా



ప్రదీప్ (జనం సాక్షి), సి. సురేష్( ప్రజా పక్షం), కర్నె బాల్ రాజ్ (నవ తెలంగాణ), హరిక్రిష్ణ (విజన్ ఆంధ్ర) ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) సభ్యులుగా నూర్ పాషా(నినాదం) కార్తీక్ (ప్రజా దర్బార్), వెంకట్ రెడ్డి (ప్రజా లక్ష్యం)లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన ఐక్యత కోసం నూతన కమిటీ కృషి చేయాలని ఈ సందర్భంగా వక్తలు ఆకాంక్షించారు. ఎన్నికైన అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## రాష్టంలో కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మదనాపూర్, కౌకుంట్ల, మూసాపేట మండలాల్లో సమీకృత మండల కార్యాలయ సముదాయాల నిర్మాణానికి రూ.49 కోట్లు మంజూరు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి ప్రకటన





వనపర్తి జిల్లా ప్రతినిధి బాలరాజు 20 సెప్టెంబర్ 2026 ఆదివారందేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1,000 రోజులు అవుతోందని, ఈ వెయ్యి రోజుల్లో దేవరకద్ర నియోజకవర్గానికి సుమారు రూ.1,034 కోట్ల నిధులు తీసుకువచ్చి వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.కొన్ని పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని, కొత్త పనులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని చెప్పారు. మదనాపూర్ మండల సమీకృత కార్యాలయ సముద...

# అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి....

రెండోసారి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ..

సోషల్ మీడియా ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించండి..

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి..

నూతనంగా ఎంపికైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేత....



జగిత్యాల జిల్లా/బుగ్గారం, సెప్టెంబర్ 20న్యూస్:రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ఇంటింటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుగ్గారం మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినా చెక్కులను,



బుగ్గారం మండలంలోని వివిధ గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియమించగా నియామక పత్రాలను మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదివారం బుగ్గారం మండలం శేకల్ల గ్రామంలో అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల చేసిన అవినీతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వివరించాలని మంత్రి గుర్తు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడుతారని భావించామని అయితే అసెంబ్లీకి రాకుండానే ప్రజా సమస్యలపై చర్చించకుండా రాద్ధాంతం చేసి బయటికి వెళ్లారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు నాలుగు గ్యారంటీలు అమలు చేస్తుందని రానున్న రోజుల్లో మరో రెండు గ్యారెంటీలను అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండోసారి అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ధర్మపురిలో మూతపడిన నైట్ కళాశాలను తెరిపించడంతో పాటు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. రోళ్ళవాగు ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు అక్కపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేస్తామని రంగధాముని పల్లి చెరువు కూడిక దయతో పాటు యశ్వంతరావుపేట చెరువు పూడిక తీసి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీటిని అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాలకు పెద్ద ఎత్తున నిధులు తీసుకు వస్తున్నామని ఇప్పటికే ప్రభుత్వం ధర్మపురి నియోజకవర్గానికి గోదావరి పుష్కరాలకు రూ, 117 కోట్లు కేటాయించిందని అభివృద్ధి పనులకు ఆర్థిక శాఖ నుంచి అనుమతి లభించిందని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి రాత్రి పగలు తేడా లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. ధర్మపురి కి బస్ డిపో సాధించడంతోపాటు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో నియోజకవర్గంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని మంత్రి కోరారు. బుగ్గారాం మండలం సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడతామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా బుగ్గారం మండలంలోని 56 మంది లబ్ధిదారులకు రూ. 15,54,400 విలువైన చెక్కులను మంత్రి లక్ష్మణ్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, బుగ్గారం మండల పార్టీ అధ్యక్షులు నర్సాగౌడ్, మాజీ జెడ్పిటిసి బాదినేని రాజేందర్, శేకల్ల సర్పంచ్ రమేష్, శేఖల్ల, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలమూరును దోచుకొని కేసీఆర్, కేటీఆర్ ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు...

-రోడ్లు,భవనాల,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి...



దేవరకద్ర సెప్టెంబర్ 20 భారత్ రిపోర్టర్ రైతుల ఇయ్యాల గోసకు కేసీఆరే కారణంఅసెంబ్లీలో ప్రాజెక్ట్ ల నిర్మాణం గురించి అడుగుతామనే కేసీఆర్ అసెంబ్లీ కి రావడం లేదు...బిఆర్ఎస్ నాయకులు రైతుల పొలాల్లోకి పోయి మొసలి కన్నీరు కారుస్తున్నారు.

### కేటీఆర్ తండ్రి చాటు బిడ్డ అని ఎద్దేవా...

-7, 8 నెలల్లో కరివేన రిజర్వాయర్‌ను నీటితో నింపుతాం...

వచ్చే జూలై వరకు కురుమూర్తి దేవాలయ ఘాట్ రోడ్ పూర్తి చేస్తాందేవరకద్రలో దాదాపుగా రూ. 200 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రులు...వచ్చే ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని 50 వేల మెజారిటీతో గెలిపించాలని పిలుపు...గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో కేసీఆర్, ఆయన కుమారుడు తెలంగాణ సంపదను దోచుకొని ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని, పాలమూరు ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి రైతుల కడుపు కొట్టారని రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలో మంత్రి వాకిటి శ్రీహరి,స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిలతో కలిసి ఆదివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. దాదాపు రూ. 200 కోట్ల వ్యయంతో చేపడుతున్న హమ్ రోడ్లు,హై లెవల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపనలు, 6కోట్ల వ్యయంతో ఊక వాగుపై నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ ప్రారంభించారు.అనంతరం మదనాపురం వ్యవసాయ



మార్కెట్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మాట్లాడారు.

### దేవరకద్రలో అభివృద్ధి పనుల వివరాలు...

మీనుగోనిపల్లి గ్రామంలో రూ. 158.36 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న హమ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.

### ఊకచెట్టు వాగుపై హెచ్ ఎల్ బీ నిర్మాణం...

కౌకుంట్ల మండలం ఫర్దీపూర్ -- ముచ్చింతల్ గ్రామాల మధ్య ఊకచెట్టు వాగుపై రూ. 40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హై లెవల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు.మదనాపూర్‌లోని ఊకచెట్టు వాగుపై రూ. 6 కోట్ల వ్యయంతో పూర్తయిన హై లెవల్ బ్రిడ్జిని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పట్టుబట్టి రూ. 110 కోట్లతో సాధించుకున్న కురుమూర్తి దేవాలయ ఘాట్ రోడ్డు పనులను వచ్చే జులై నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలోనూ,విలేకరుల సమావేశంలోనూ బీఆర్ ఎస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఓ బచ్చాగాడు, తండ్రి చాటు నాయకుడైన కేటీఆర్ నిన్న పెబ్బేరు వచ్చి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు. నేను,ముఖ్యమంత్రి కేటీఆర్ లాగా తండ్రి పేరు చెప్పుకొని ఎమ్మెల్యే కాలేదు. జూరాల, నెట్టంపాడు ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే పూర్తయ్యాయి. కమిషన్ల కోసమే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి కూల్చేశారు తప్ప, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయలేదు" అని ధ్వజమెత్తారు.తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ: ఆంధ్రలో కాంగ్రెస్ దెబ్బతింటుందని తెలిసినా విద్యార్థుల బలిదానాలు చూడలేక సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ పోరాడితే రాష్ట్రం రాలేదని, తాను పదవికి రాజీనామా చేసి పోరాడానని చెప్పారు. స్వయంగా కేసీఆర్ అసెంబ్లీలో సోనియా గాంధీని దేవత అని కొనియాడిన విషయాన్ని గుర్తుచేశారు

### కృష్ణా జలాల దోపిడీకి కేసీఆర్ యే కారణం

వైఎస్ జగన్‌కు ప్రగతి భవన్‌లో బిర్యానీ తినిపించి, రాయలసీమకు 90 వేల క్యూసెక్కుల నీటిని తరలించుకుపోయేలా పోతిరెడ్డిపాడుకు అనుమతులిచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు.మహబూబ్ నగర్,నల్లగొండ జిల్లాలో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేవు తీవ్ర కరువు పరిస్థితులు కనబడుతున్నాయన్నారు.ఎస్ ఎల్ బిసి, నాడు కాంగ్రెస్ ప్రారంభించిన ప్రాజెక్టులు 10ఏళ్లలో పూర్తి చేసి ఉంటే నేడు రైతులకు ఇంత గోస ఉండేది కాదన్నారు.అసెంబ్లీలో ఇవి అడుగుతామనే కేసీఆర్ అసెంబ్లీ కి రావడం లేదన్నారు.బిఆర్ఎస్ నాయకులు రైతుల పొలాల్లోకి పోయి మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు.

### 7, 8 నెలల్లో కరివేనకు నీళ్లు.. సంక్షేమ పాలనే కాంగ్రెస్ ధ్యేయం

ఉద్దండపూర్ భూసేకరణ కోసం కలెక్టర్ ఖాతాలో రూ. 560 కోట్లు జమ చేశామని, రాబోయే 7, 8 నెలల్లో కరివేన రిజర్వాయర్‌ను నీటితో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని భరోసా ఇచ్చారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు అందిస్తున్నామని, పేద పిల్లలకు నాణ్యమైన విద్యనందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను తెస్తున్నారని కొనియాడారు. 80 వేల పుస్తకాలు చదివాననే కేసీఆర్, పేద పిల్లలకు చదువు ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులు, సూపర్‌మార్కెట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తూ ఆర్థిక స్వావలంబన చేకూరుస్తున్నామని చెప్పారు.నియోజకవర్గానికి అత్యధికంగా నిధులు తెచ్చి డిగ్రీ కాలేజ్, 100 పడకల ఆసుపత్రి, కోర్టు భవనం సాధించిన స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో 50 వేల మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, అదరపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా ఎస్పీ



జానకి, మున్సిపల్ చైర్మన్ దమయంతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తాసిల్దార్ హర్షద్, నాయకులు అరవింద్ రెడ్డి, అంజిరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, కిషన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి న విద్యార్థులకు మళ్లీ అనారోగ్య స్థితి.



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 0 (హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి న విద్యార్థులకు మళ్లీ అనారోగ్య స్థితి. ఇది డాక్టర్ల నిర్లక్ష్యమా లేక ప్రభుత్వ నిర్లక్ష్యమా అని (పిడి ఎ స్ యు) రాష్ట్ర నాయకులు బాల కృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మహేష్ అన్నారు. నారాయణ పే ట జిల్లా, ధన్వాడ మండలంలోని మోడల్ స్కూల్ హాస్టల్లో నీవిద్యా ర్థులకు వైద్యులు చికిత్సచేసి హా స్టల్ కు పంపిం చిన మళ్లీ అనారో గ్యస్థితికి చేరుకున్నరనీ తెలిసి పి. డి.ఎస్.యు బృందం హాస్టల్ కీ చే రుకొని విద్యార్థులనీ హాస్పిటల్ కీ తరలించారు.ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ....కే జీ బీ వీ టై పు- 4 హాస్టల్లో నిన్న ఫుడ్ పాయి జన్ కావడం తో అనేక మంది వి ద్యార్థులు మండల కేంద్రం లోని ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మి ట్ కాగా16 మంది విద్యార్థులకు



సీరియస్ గా ఉందని జిల్లా ఆస్ప త్రికి తరలించాయరు.అయితే ఆ హాస్పిటల్లో వైద్యులు విద్యార్థుల కు చికిత్స చేసి ఏమి పరవాలేదు అని, హాస్టల్ కి వెళ్లొచ్చని చెప్పా రనీ,తీరా చూస్తే మళ్లీ 5 మందికి తీవ్రంగా అనారోగ్య స్థితికి చేరు కున్నారు. మళ్ళీ అంబులెన్స్ లో విద్యార్థులను జిల్లా ఆస్పత్రికి త రలించారు. అసలు ఏమి పరవా లేదు అని చెప్పిన వైద్యులే,మళ్లీ అదే విద్యార్థులకు అనారోగ్య స్థి తికి చేరుకోవడనికి కారణాలేంట ని వారు మండిపడ్డారు. ఇది ము మ్మాటికీ డాక్టర్ల నిర్లక్ష్యమేనని వా రు మండిపడ్డారు.అంతే కాకుండ విద్యార్థులు అనారోగ్య స్థితికి చే రుకున్న విషయాం తల్లిదండ్రుల కు తెలియగా వాళ్ళు పూర్తి గా ఆందోళన పడుతున్నారని కానీ విద్యార్థుల కోసం పనిచేసే విద్యా శాఖ అధికారులు మాత్రంఇప్పటి కీ దీని పైన ఇలాంటి స్పందన లే కుండా పూర్తిగా అందుబాటులో లేని స్థితిలో ఉన్నారని వారు అ న్నారు. ఒకపక్క విద్యార్థులు అ ను రాగ్యస్థితికి చేరుకొని పూర్తిగా ఆందోళన పడతా ఉంటే ఇంకొక పక్క ప్రభుత్వ అధికారుల పర్య వేక్షణ లేకపోవడం ఇది చాలా చి గ్గుచేటు అని అన్నారు.ఫోన్ చేసి నా రిసీవ్ చేసుకోలేదనివారుమం డిపడ్డారు. దీనిపై విద్యార్థుల సం తృప్తికి చెంది పి.డి.ఎస్.యు ఆ ధ్వర్యంలో హాస్టల్ ముందు నిరస న కార్యక్రమానికి దిగారు, అధికా రుల దీనిపై వెంటనే స్పందించాల ని వారి డిమాండ్ చేశారు. ఒకవే ళ లేని పక్షంలో డీఈవో, కార్యాల యం ప్రభుత్వ హాస్పిటల్ ముం దు నిరసన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో పి.డి.ఎస్.యుమండల కార్యదర్శి పరశురాం,మండలనా యకులు రాకేష్, నరసింహ,కృష్ణ శివ తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి న విద్యార్థులకు మళ్లీ అనారోగ్య స్థితి.




నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 0 (హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి న విద్యార్థులకు మళ్లీ అనారోగ్య స్థితి. ఇది డాక్టర్ల నిర్లక్ష్యమా లేక ప్రభుత్వ నిర్లక్ష్యమా అని (పిడి ఎ స్ యు) రాష్ట్ర నాయకులు బాల కృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మహేష్ అన్నారు. నారాయణ పే ట జిల్లా, ధన్వాడ మండలంలోని మోడల్ స్కూల్ హాస్టల్లో నీవిద్యా ర్థులకు వైద్యులు చికిత్సచేసి హా స్టల్ కు పంపిం చిన మళ్లీ అనారో గ్యస్థితికి చేరుకున్నరనీ తెలిసి పి. డి.ఎస్.యు బృందం హాస్టల్ కీ చే రుకొని విద్యార్థులనీ హాస్పిటల్ కీ తరలించారు.ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ....కే జీ బీ వీ టై పు- 4 హాస్టల్లో నిన్న ఫుడ్ పాయి జన్ కావడం తో అనేక మంది వి ద్యార్థులు మండల కేంద్రం లోని ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మి ట్ కాగా16 మంది విద్యార్థులకు సీరియస్ గా ఉందని జిల్లా ఆస్ప త్రికి తరలించాయరు.అయితే ఆ హాస్పిటల్లో వైద్యులు విద్యార్థుల కు చికిత్స చేసి ఏమి పరవాలేదు అని, హాస్టల్ కి వెళ్లొచ్చని చెప్పా రనీ,తీరా చూస్తే మళ్లీ 5 మందికి తీవ్రంగా అనారోగ్య స్థితికి చేరు కున్నారు. మళ్ళీ అంబులెన్స్ లో విద్యార్థులను జిల్లా ఆస్పత్రికి త రలించారు. అసలు ఏమి పరవా లేదు అని చెప్పిన వైద్యులే,మళ్లీ అదే విద్యార్థులకు అనారోగ్య స్థి తికి చేరుకోవడనికి కారణాలేంట ని వారు మండిపడ్డారు. ఇది ము మ్మాటికీ డాక్టర్ల నిర్లక్ష్యమేనని వా రు మండిపడ్డారు.అంతే కాకుండ విద్యార్థులు అనారోగ్య స్థితికి చే రుకున్న విషయాం తల్లిదండ్రుల కు తెలియగా వాళ్ళు పూర్తి గా ఆందోళన పడుతున్నారని కానీ విద్యార్థుల కోసం పనిచేసే విద్యా శాఖ అధికారులు మాత్రంఇప్పటి కీ దీని పైన ఇలాంటి స్పందన లే కుండా పూర్తిగా అందుబాటులో లేని స్థితిలో ఉన్నారని వారు అ న్నారు. ఒకపక్క విద్యార్థులు అ ను రాగ్యస్థితికి చేరుకొని పూర్తిగా ఆందోళన పడతా ఉంటే ఇంకొక పక్క ప్రభుత్వ అధికారుల పర్య వేక్షణ లేకపోవడం ఇది చాలా చి గ్గుచేటు అని అన్నారు.ఫోన్ చేసి నా రిసీవ్ చేసుకోలేదనివారుమం డిపడ్డారు. దీనిపై విద్యార్థుల సం తృప్తికి చెంది పి.డి.ఎస్.యు ఆ ధ్వర్యంలో హాస్టల్ ముందు నిరస న కార్యక్రమానికి దిగారు, అధికా రుల దీనిపై వెంటనే స్పందించాల ని వారి డిమాండ్ చేశారు. ఒకవే ళ లేని పక్షంలో డీఈవో, కార్యాల యం ప్రభుత్వ హాస్పిటల్ ముం దు నిరసన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో పి.డి.ఎస్.యుమండల కార్యదర్శి పరశురాం,మండలనా యకులు రాకేష్, నరసింహ,కృష్ణ శివ తదితరులు పాల్గొన్నారు.

## అయిజలో వినాయక చవితి అన్నదాన కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు

### 19, 8వ వార్డుల్లో ఘనంగా అన్నదాన కార్యక్రమాలు

### రెండు వార్డుల్లో భక్తులకు అన్నదానం



అయిజ అయిజ మున్సిపాలిటీ పరిధిలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. 19వ వార్డులో పాల కృష్ణ ఆహ్వానం మేరకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావల్లి ఆచారి, సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా 8వ వార్డులో రాక్ స్టార్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి అన్నదాన కార్యక్రమంలోనూ మాస్టర్ షేక్షావల్లి ఆచారి, పోతుల మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా భక్తులకు అన్నదానం చేయడం సేవా కార్యక్రమాల్లో



ముఖ్యమైనదని పేర్కొన్నారు. భక్తి, సేవ, మానవత్వం అనే స్ఫూర్తితో కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు డాన్ వీరన్న, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు షాలు, కాంగ్రెస్ యువ నాయకుడు న్యాయవాది కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాడికల్ సర్పంచ్ దుర్గపు సుజాతకు ఘన నివాళులు



కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 20 : మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ సర్పంచ్ శ్రీమతి దుర్గపు సుజాత అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ తాడికల్ గ్రామానికి చేరుకుని సుజాత భౌతికకాయానికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుజాత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యేతో పాటు టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి తిరుపతి తదితరులు పాల్గొని సుజాతకు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు.

## ఆర్యవైశ్య గణపతి వద్ద ఘనంగా అన్న ప్రసాదం...

### 108 భోగాలను సమర్పించి స్వామివారికి వైభవంగా ప్రత్యేక పూజ...






జగిత్యాల జిల్లా, ధర్మపురి, సెప్టెంబరు 20, ధర్మపురి పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య గణపతి మండపం వద్ద ఆదివారం మధ్యాహ్నం అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు సాయిని శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పిన్న శ్రీనివాస్ సహాయ సహకారాలతో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి వారు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.అనంతరం సాయంత్రం గణపతి మండపం వద్ద 108 భోగాలను స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని 108 భోగాలను స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆర్యవైశ్య గణపతి మండపాన్ని ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండపాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు వేముల నాగలక్ష్మి, కొప్పుల ఈశ్వర్‌ను శాలువాలతో సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెక్కెం నేలబిల్కులో మద్యం వేలం గ్రామ తీర్మానానికి విరుద్ధమా

## మద్యపాన నిషేధానికి సర్పంచ్, వార్డు సభ్యుల తీర్మానం

## రైతు కమిటీ ఆధ్వర్యంలో వేలం నిర్వహణపై ప్రజాగ్రహం

### ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యమివ్వాలంటున్న స్థానికులు



చిన్నంబావి సెప్టెంబర్ 20 :వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం నేలబిల్కు గ్రామంలో మద్యం విక్రయాలకు సంబంధించిన వ్యవహారం వివాదాస్పదంగా మారింది. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి గ్రామంలో మద్యపాన నిషేధం అమలు చేయాలని తీర్మానం చేసిన నేపథ్యంలో, రైతు కమిటీ ఆధ్వర్యంలో బెల్ట్‌షాపు వేలం నిర్వహించినట్లు సమాచారం రావడం చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో మద్యం విక్రయాల వల్ల ప్రజలు, ముఖ్యంగా కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే అభిప్రాయంతో



గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు మద్యపాన నిషేధానికి అనుకూలంగా తీర్మానం చేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు. అయితే మరోవైపు రైతు కమిటీ ఆధ్వర్యంలో బెల్ట్‌షాపు వేలం నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు సమాచారం వెలువడటంతో గ్రామంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ పాలకవర్గం చేసిన తీర్మానాన్ని పట్టించుకోకుండా వేలం నిర్వహించడం సముచితమా? అంటూ పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. తీర్మానానికి విలువ లేదా గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవంగా లేదా అధికారికంగా చేసిన తీర్మానానికి సంబంధించి తదుపరి చర్యలు ఎలా ఉండాలి, గ్రామంలో మద్యం విక్రయాలకు అనుమతులు, బెల్ట్‌షాపుల నిర్వహణపై ప్రభుత్వ నిబంధనలు ఏమిటి, అనే అంశాలపై కూడా స్పష్టత అవసరమని స్థానికులు కోరుతున్నారు. గ్రామంలో శాంతియుత వాతావరణం, కుటుంబాల సంక్షేమం, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల తీర్మానం అమలులో ఉందా? రైతు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు చెబుతున్న వేలానికి అధికారిక అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. గ్రామ పాలకవర్గ తీర్మానం ఒకవైపు రైతు కమిటీ చర్యలు మరోవైపు ఉండటంతో బెక్కెం నేలబిల్కులో మద్యం దుకాణం వ్యవహారం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అంగరంగవైభవంగా గణనాథుని శోభాయాత్ర..

## శోభాయాత్రలో డ్యాన్స్ చేసిన మంత్రి అడ్లూరి..



జగిత్యాల జిల్లా,ధర్మపురి/సెప్టెంబర్ 20:జగిత్యాల జిల్లా ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుని పూజల అనంతరం ఆదివారం గణనాథుని నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం కార్యక్రమం ఆదివారం ధర్మపురిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శోభాయాత్రలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డ్యాన్స్ చేసి అందరినీ ఆకట్టుకున్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర ధర్మపురి పట్టణ పురవీధుల్లో గణనాథుని ఊరేగిస్తూ గోదావరి నది తీరం వరకు సాగింది. భక్తుల కొలహాలం మధ్య గోదావరి నదిలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఆద్యాంతం వైభవంగా సాగిన శోభాయాత్రకు ధర్మపురి ప్రజలు అడుగడుగున నీరాజనం పలికారు.

## చెల్లెపాడు సర్పంచ్ కు కేటీఆర్ ఘన సన్మానం

## శాలువా కప్పి అభినందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

### చెల్లెపాడు గ్రామ సర్పంచ్‌తో కేటీఆర్ ఆత్మీయ భేటీ



చిన్నంబావి సెప్టెంబర్ 20-:వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగనేని అభిలాష రావు, నివాసానికి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ సందర్భంగా చెల్లెపాడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ నరసింహను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆత్మీయంగా పలకరిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసింహను కేటీఆర్ అభినందించి, గ్రామ ప్రజలకు అందిస్తున్న సేవలు, స్థానికంగా చేపడుతున్న కార్యక్రమాల గురించి ఆరా తీసినట్లు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన సందర్భంగా సర్పంచ్ నరసింహ ఆత్మీయంగా మాట్లాడారు. ఈ కలయికతో చెల్లెపాడు గ్రామ బిఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.చెల్లెపాడు సర్పంచ్ నరసింహను కేటీఆర్ శాలువాతో సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంథనిలో భక్తిశ్రద్ధలతో జల్సా సీరత్-ఉన్-నబీ వేడుకలు



మంథని, సెప్టెంబర్ 20 (ంథని పట్టణంలో జల్సా సీరత్-ఉన్-నబీ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎస్ఎల్‌బీ ఫంక్షన్ హాల్‌లో సాలేహా మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ యాకుబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మత పెద్దలు పాల్గొని ప్రవక్త మహమ్మద్ జీవిత చరిత్ర, ఆయన బోధనలు, మానవతా విలువలను వివరించారు. జల్సా సీరత్-ఉన్-నబీ కార్యక్రమం సందర్భంగా ఫంక్షన్ హాల్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రవక్త మహమ్మద్ చూపిన మార్గం, ఆయన జీవితం ద్వారా సమాజానికి అందించిన సందేశాలను మత పెద్దలు వివరించారు. తల్లిదండ్రుల మార్గదర్శకంలో నడవడికను పిల్లలు అనుసరిస్తారని, పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రుల దృష్టి ఆవశ్యకం అన్నారు. విద్యార్థుల్లో ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జీవిత చరిత్ర, బోధనలు, నైతిక విలువలపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రతిభను వెలికితీసేందుకు ఈ నెల 13 తేదీన పెద్దపల్లి జిల్లా జమియత్ ఉలమా ఆధ్వర్యంలో మంథని పట్టణంలో 'సీరత్ ఉన్ నబీ టాలెంట్ పరీక్ష' నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పరీక్షల లో పాస్ అయినా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతేకాకుండా పరీక్షలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి అందించారు. కార్యక్రమానికి హాజరైన మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. జల్సా సీరత్-ఉన్-నబీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సాలేహా మజీద్ కమిటీ సభ్యులు, నిర్వాహకులు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలతో పాటు ముస్లిం సమాజ ప్రతినిధులు, కమిటీ సభ్యులు, యువత, పెద్దలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలోజమియత్ ఉలమా జిల్లా అధ్యక్షుడు లాయ్ ఖుల్లా, ముఖ్తి సాదిక్, మౌలానా జమీల్, మౌలానా ఖయ్యూం, మౌలానా రిజ్వాన్,మరియు సాలెహా మజీద్ కమిటీ సభ్యులు మరియు స్థానిక మైనారిటీ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గడ్డ బసాపురంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు

### ఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల అధ్యక్షుడు కేత పాగా గోపాల్ మాదిగ



చిన్నంబావి సెప్టెంబర్ 20 :వనపర్తి జిల్లా చిన్నంబావి: గడ్డ బసాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. చిన్నంబావి మండల అధ్యక్షుడు కేతపాగ గోపాల్ మాదిగ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడిగా నాగపురి భాస్కర్, అధికార ప్రతినిధిగా ఎన్ బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎన్ నరేష్, ఎన్ అశోక్, సలహాదారుడిగా ఎన్. రాముడు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల కోశాధికారి మొలకలపల్లి సాములయ్య, పెద్దమారు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మెలకలపల్లి శివ, బొల్లి శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత బి అర్ ఎస్ నాయకుడు జగన్ కుటుంబానికి ?21.36 లక్షల ఆర్థిక సాయం అందించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్....

జగిత్యాల జిల్లా/ ఎండపల్లి, సెప్టెంబర్ 20, :జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం, ఎండపల్లి



మండలం గుల్లకోట గ్రామానికి చెందిన బి అర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దివంగత సింహాచలం జగన్ కుటుంబానికి బి అర్ ఎస్ పార్టీ అధిష్టానం మరియు నియోజకవర్గ నాయకులు కొండంత అండగా నిలిచారు. ఇటీవల అకాల మరణం చెందిన జగన్ చిత్రపటానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బి అర్ ఎస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన ?10 లక్షలు, ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు మరియు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సేకరించిన ?11,36,000లతో కలిపి మొత్తం ?21,36,000/- ఆర్థిక సాయాన్ని శనివారం వారి కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు.సింహాచలం జగన్ సేవలు ఎనలేనివి: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... "పార్టీ అభివృద్ధికి, నియోజకవర్గంలో బి అర్ ఎస్ బలోపేతానికి సింహాచలం జగన్ చేసిన సేవలు ఎనలేనివి. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటు. జగన్ పార్టీకి అందించిన సేవలను గుర్తుంచుకొని, వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం. బి అర్ ఎస్ పార్టీ జగన్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల బి అర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వసుందర గ్రామంలో ఘనంగా కుంకుమ పూజలు



మెళియాపుట్టి, శివ సూర్య, సెప్టెంబర్ 20: మెళియాపుట్టి మండలం వసుంధర గ్రామంలో ఆదివారం ఘనముగా కుంకుమ పూజలు నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయకుని నవరాత్రుల సందర్భంగా ఆరవ రోజు వసుంధర గ్రామంలో మహిళలు కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో ఘనముగా నిర్వహించారు. గ్రామంలో ఎన్నడూ లేని విధంగా రైతు ఆకారంలో ఉన్న 25 అడుగుల గణేష్ విగ్రహం మండపం దగ్గర 27 మంది మహిళలు సామూహిక కుంకుమ పూజలతో పాటు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కుంకుమ పూజల వలన గ్రామంలో ప్రజలందరూ కి సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని విశ్వాసం.ఈ కార్యక్రమంలో యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాల వర్షిత ఇన్ లైన్ హాకీ భారత జట్టుకు ఎంపిక




మెళియాపుట్టి, శివ సూర్య, సెప్టెంబర్ 20: మెళియాపుట్టి గ్రామానికి చెందిన కాల ప్రసాద్ కుమార్తె కళా వర్షిత, కాల రామారావు (సాయిరామ్) మనవరాలు ఇన్‌లైన్ హాకీ జూనియర్ బాలికల విభాగంలో భారత జట్టుకు ఎంపికైంది. 2026 అక్టోబర్ 2వ తేదీ నుంచి 18వ తేదీ వరకు పరాగ్వే దేశంలోని అసున్సియోన్, సౌత్ అమెరికాలో నిర్వహించనున్న ప్రపంచ హాకీ ఆటలు 2026 పోటీలలో భారత జట్టు తరఫున జూనియర్ బాలికల ఇన్‌లైన్ హాకీ విభాగంలో కాల వర్షిత ఎంపికైంది.మెళియాపుట్టి గ్రామానికి చెందిన యువ క్రీడాకారిణి భారత జట్టుకు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయస్సులోనే క్రీడారంగంలో ప్రతిభ కనబరిచి భారత జట్టుకు ఎంపిక కావడం జిల్లాకు, మండలానికి,గ్రామానికి, గర్వకారణంగా నిలిచిందన్నారు.కాల వర్షిత భారత జట్టుకు ఎంపిక కావడంపై సాయి భక్తులు, సాయి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆమెకు తమ ఆశీస్సులు అందించారు.భారత జట్టులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

## నశాముక్త యువ -- వికసిత్ భారత్ కోసం యువత సంకల్పం




గుంటూరు,శివసూర్య,సెప్టెంబర్ 20:నశాముక్త యువ -- వికసిత్ భారత్ 100 వారాల కార్యక్రమంలో భాగంగా రాష్ట్రీయ సంకల్ప సమారోహ్ కార్యక్రమాన్ని గుంటూరులోని ప్రభుత్వ మహిళా కళాశాల లో నిర్వహించారు. మేరా యువ భారత్, గుంటూరు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు పాల్గొని నషా ముక్త సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని సంకల్పం




చేశారు. నషా పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని, తోటి యువతను కూడా చైతన్యపరచాలని కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేరా యువ భారత్, గుంటూరు డిప్యూటీ డైరెక్టర్ కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ, నషా ముక్త యువతే దేశ ప్రగతికి కీలక శక్తి అని పేర్కొన్నారు. యువతలో ఆరోగ్యం, ఫిట్‌నెస్, నషా ముక్త జీవనం మరియు జీవన నైపుణ్యాలపై అవగాహన పెంపొందించడమే ఈ 100 వారాల కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంచడంతో పాటు ఆరోగ్యం, క్రీడలు, సానుకూల ఆలోచనలు, సామాజిక బాధ్యత వంటి అంశాలపై నిరంతరం కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎం. సంతోష్ కుమారి, మాట్లాడుతూ విద్యార్థులు నశా పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు సమాజంలో నషా ముక్త జీవన విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో యువత నషా ముక్త ప్రతిజ్ఞ చేయడంతో పాటు సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. నషా ముక్త భారత నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంచే విధంగా చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.




## వాయుగుండం హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-- ఎమ్మెల్యే ఎంజీఆర్ మెళియాపుట్టి, శివ సూర్య, సెప్టెంబర్ 20: బంగాళాఖాతంలో ఏర్పడిన



వాయుగుండం ప్రభావంతో శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో పాతపట్నం నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శాసనసభ్యులు మామిడి గోవిందరావు కోరారు. ఈనెల 22, 23 తేదీలలో బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం సందర్భంగా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అలాగే విద్యుత్ స్తంభాలు, చెట్లు,శిధిలావస్థలో ఉన్న భవనాలలో ఉండకూడదని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రైతులు,గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రత్యేక అప్రమత్తతతో ఉండాలని సూచించారు.వాయుగుండం కారణంగా నియోజకవర్గంలో ఎటువంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా తక్షణ సహాయం కోసం వెంటనే పాతపట్నం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంకు సంప్రదించవలసిందిగా కోరారు. ఈ దిగువన ఇచ్చిన నెంబర్లకు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవలసిందిగా శాసనసభ్యులు తెలియజేశారు. 63030 45925, 89858 08888, 80087 15770 "ప్రజల భద్రతే మా ప్రధాన బాధ్యత,అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమాచారం అందించండి -- అవసరమైన సహాయం అందించేందుకు అత్యవసర చర్యలు తీసుకుంటాం."

## తెలంగాణ అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి మండల నూతన అధ్యక్షునిగా బొంకూరి రాజు.

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సెప్టెంబర్ 20 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్: ఆదివారం రోజున రాష్ట్ర అధ్యక్షులు వెల్మకంటి దయాకర్ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి లోని కాకతీయ వనవిహార్ పార్క్ లో మధ్యాహ్నం 1:30 గంటలకు తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు గొర్రె థామస్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించి,ఎల్కతుర్తి మండల కమిటీ నూతన అధ్యక్షుని గా ఇందిరానగర్ గ్రామానికి చెందిన బొంకూరి రాజును నియమించడం జరిగింది. ఉపాధ్యక్షులు దామెర గ్రామానికి చెందిన గొర్రె తిరుపతి, ఎల్కతుర్తి గ్రామానికి చెందిన అంబాల కిరణ్ , ప్రధాన కార్యదర్శిగా పెంచికలపేట్ గ్రామానికి చెందిన బొల్లారపు శ్రీనివాస్,సహాయ కార్యదర్శులు గా చిలుముల ప్రమోద్,గొర్రె అజయ్ ఆరేపల్లి కిరణ్, సలహాదారులుగా ఎల్తూరి సురేష్, సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఆరేపల్లి రాజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అనేక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్య పరచాలని, సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నిక కాబడిన బొంకూరి రాజు మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన, జిల్లా నాయకులకు, సంఘం సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నేటి నుంచి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మండలంలోని అన్ని గ్రామాలలో కమిటీలు వేసి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబాల ఆర్య రాజ్ మండల కమిటీ సభ్యులు, అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మన్నపేటలో ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరం... దాదాపు 200 మందికి పరీక్షలు, మందుల పంపిణీ..

సేవలను కొనియాడిన ప్రజాప్రతినిధులు...

జగిత్యాల జిల్లా/గొల్లపల్లి, అర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్:జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జగిత్యాలకు చెందిన ప్రముఖ 'గంగారాం చర్మవ్యాధుల హాస్పిటల్' ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరానికి గ్రామీణ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రసిద్ధ చర్మ, సుఖ, కుష్టు వ్యాధులు మరియు కాస్మెటాలజీ నిపుణులు డాక్టర్ యెనుగందుల నరేష్( ఎంబిబిఎస్, డి డి వి ఎల్ కాస్మటాలజీ ), వైద్యురాలు శుభాంగి, స్వయంగా రోగులను పరీక్షించి, వైద్య సలహాలతో పాటు చికిత్స అందించారు. దమ్మన్నపేటతో పాటు సమీప గ్రామాలైన ఆత్మకూరు, లక్ష్మీపూర్, భీంరాజ్ పల్లి, గుల్లకోట తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చిన సుమారు 202 మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.అలర్జీలు, తామర, గజ్జి, పేనుకొరుకుడు, బొల్లి, సొరియాసిస్ వంటి దీర్ఘకాలిక చర్మ వ్యాధులు, జుట్టు రాలే సమస్యలు, చుండ్రుతో పాటు సుఖవ్యాధులు, కుష్టు వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేపట్టారు.గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యుత్తమ వైద్య సేవలను ఉచితంగా అందించిన డాక్టర్ నరేష్‌ను, గంగారాం హాస్పిటల్ యాజమాన్యాన్ని స్థానిక సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్ గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్, ఉప సర్పంచ్ మామిడిపల్లి శ్రీమతి రమేష్, వార్డు సభ్యులు బంగుడపు రాజిరెడ్డి,మిట్ట అంజి, జంగిలి వంశీ, భార్గవ్ వెంకటేష్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు బంగాడపు రాజిరెడ్డి, మిట్ట అంజి, జంగిలి వంశీ, భార్గవ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఉచిత శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ నరేష్ ను గంగారాం హాస్పిటల్ యాజమాన్యాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## మృతిని కుటుంబాని పరామర్శించిన భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది బొట్ల సుధాకర్

భూపాలపల్లి నియోజకవర్గ ( రేగొండ) ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్20 జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండల కేంద్రానికి చెందిన దొగ్గేల పోచయ్య అనారోగ్యంతో మరణించగా అతని కుటుంబాన్ని పరామర్శించిన భూపాల్ పల్లి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది బోట్ల సుధాకర్ అలాగే హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది గడ్డం వీరస్వామి సిద్దిపేట ఏసిపి గడ్డం సదన్ కుమార్ వచ్చి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి పోశయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి మాదిగ, జాగృతి అధ్యక్షులు గజ్జల పైడయ్య ,మైస రమేష్ మైస బాబు (చంద్రన్న) గౌరవ అధ్యక్షులు ఆలూరు విజయ్, గజ్జల రమేష్ కోలేపాక రమేష్ గజ్జల నరేష్ గడ్డం మహేందర్, దొగ్గల సురేష్,దొగ్గల నరేష్ దొగ్గల కుమార్, కొలెపాక ప్రకాష్ కోలేపాక అఖిల్, యాస బాబు, యాస సాంబయ్య, కోడపాక రమేష్ తదితరులు పాల్గొనడం

## మునిపల్లి మండలంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మునిపల్లి మండల

తాజా మాజీ జడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్.

సంగారెడ్డి జిల్లా, మునిపల్లి మండలం సెప్టెంబర్ 20 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): మునిపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మునిపల్లి మండల తాజా మాజీ జెడ్పిటిసి పైతర్ మీనాక్షి కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సహకారంతో గత సంవత్సరం నుండి సుమారు మండలంలో 150 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని వారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్. మండల నాయకులు గడ్డం భాస్కర్ కుమ్మరి శేఖరు

## డాక్టర్ లు సేవా దృక్పథంతో పనిచేయాలి

## రాఘవేంద్ర ప్రజా వైద్యశాల ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో ప్రముఖులు



వైద్యరంగంలో పనిచేస్తున్న డాక్టర్ లు సేవా దృక్పథంతో సేవలందించాలని తెలిపారు కొండపల్లి కూటమి నాయకులు. ఇబ్రహీంపట్నంలోని ప్రముఖ వైద్యశాల రాఘవేంద్ర ప్రజా వైద్యశాల మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ క్యాంపును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన రావు (గాంధీ), కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన



చిట్టిబాబు ప్రారంభించారు. వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలు, పరీక్షలు, చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా దృక్పథంతో డాక్టర్ రాఘవేంద్రరావు, డాక్టర్ ఆయేషా భాను ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పేదలకు ఇదేవిధంగా మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. పేదలకు సైతం కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. శిబిరంలో 200 మందికి పైగా వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు రామినేని రాజా, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, బిజెపి జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్, టిఎన్టియుసి నాయకులు కూచిపూడి దిలీప్, టిడిపి నాయకులు పులి దాస్, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రికెట్ కిట్లు, టీ షర్టు పంపిణీ చేసిన మండల టీడీపీ అధ్యక్షులు ఎన్. వేణు



గ్రామీణ ప్రాంతాల్లో యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నక్కనబోయిన వేణు తన సొంత నిధులతోఆదివారం శోభనాపురం గ్రామంలోని యువతకు క్రికెట్ కిట్లు, టీ షర్టు అందజేశారు.ఈ సందర్భంగా యువతతో కలిసి క్రికెట్ క్రీడాకారులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందిస్తూ,యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని వేణు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. క్రికెట్ కిట్లు, టీ షర్టు అందుకున్న యువత నక్కనబోయిన వేణుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శోభనాపురం గ్రామ బ్యాంక్ చైర్ పర్సన్ నలజాల హరిబాబు,దాసరి రాంప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## భారీ అన్నదానాలు ఒక ప్రక్క గణపతి నిమజ్జనాలు మరో వైపు

ట్రాఫిక్ సమస్యలు ప్రారంభం

(ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు)



వినాయక నవరాత్రి ఉత్సవాలు అప్పుడే సగం రోజులు పూర్తి అయినాయి. శని, ఆదివారములు హైదరాబాదులో ప్రైవేట్ ఉద్యోగస్తులకు సెలవు రోజులు కావడంతో వినాయకుని పూజలు అత్యంత ఉత్సహంతో నిర్వహిస్తున్నారు.శని, ఆదివారాలు అనేకచోట్ల భారీ అన్నదానం జరుపుతున్నారు. మహిళలు



ఆశక్తికరంగా డి. జె. డ్యాన్సులు, కోలాటం ఆడుతుండగా కొన్నిచోట్ల చిన్న పిల్లలతో కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిజాంపేట్, రాజీవ్ గాంధీ నగర్, బాచ్ పల్లి తదితర ప్రాంతాలలో గణేష్ నిమజ్జనం జరుపుతున్నారు. శ్రీ భ్రమరాంభా మల్లికార్జున స్వామి వారి ఆలయం వద్ద శనివారం రాత్రి అన్నదానం జరిగింది. నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్ ఒకటవ బ్లాక్ వద్ద ఆదివారం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. అలాగే నిజాంపేట్ గ్రామ పంచాయతీ వద్ద 'ఏనుగుల' వారి ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్నదానం జరిగింది. "వర్టెక్స్" కాలనీ వద్ద గణపతికి ఘనంగా పూజలు నిర్వహించారు. మహిళలు నృత్యాలు చేశారు.

శివసూర్య
సోమవారం - 21 - సెప్టెంబర్ - 2026

# రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని చెబుతున్న సైంటిస్టులు.. ఎందుకో తెలిస్తే మీరు కూడా అలాగే చేస్తారు..

పూర్వం ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసే వారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండేవారు. రోజూ బలవర్ధకమైన ఆహారం తినేవారు. అంతేకాదు రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారు. త్వరగా నిద్రించేవారు. ఉదయం త్వరగా నిద్రలేచేవారు. ఇలా అన్ని రకాలుగా వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించేవారు. కనుకనే ఎన్నో ఏళ్ల పాటు వారు ఆరోగ్యంగా జీవించగలిగారు. అయితే అప్పట్లో ప్రజలు అంత ఆరోగ్యంగా ఉండడానికి కారణం పౌష్టికాహారం తీసుకోవడం మాత్రమే కాకుండా రాత్రి పూట త్వరగా భోజనం చేయడమే అని చెప్పవచ్చు. సైంటిస్టులు ఈ విషయంపై అధ్యయనాలు కూడా చేపట్టి వాస్తవమే అని తేల్చారు. ఈ క్రమంలోనే రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని, దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు.



**బరువు తగ్గేందుకు..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. భోజనాన్ని కనీసం రాత్రి 7.30 గంటల లోపు ముగించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట త్వరగా భోజనం చేయాలి. దీని వల్ల మనం తిన్న ఆహారం నుంచి వచ్చే శక్తిని ఖర్చు పెట్టేందుకు శరీరానికి తగిన సమయం లభిస్తుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తప్పనిసరిగా ఈ సూచనను పాటించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల ఊబకాయం బారిన పడకుండా ఉంటారు.

**క్యాన్సర్ రాకుండా..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అంటున్నారు. త్వరగా భోజనం ముగించే పురుషులకు 26 శాతం వరకు క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. అదే స్త్రీలకు అయితే 16 శాతం వరకు క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. రాత్రి త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించడం వల్ల ఉదయం త్వరగా నిద్రలేస్తారు. దీని వల్ల నిద్రలేమి ఉండదు. పైగా ఉదయం నిద్ర లేచిన వెంటనే యాక్టివ్‌గా ఉన్నట్లు ఫీలవుతారు. శరీరానికి శక్తి లభించినట్లు ఉత్సాహం వస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. బద్దకం పోతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే జీర్ణ వ్యవస్థకు కావల్సినంత విశ్రాంతి లభిస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయగలుగుతుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే అవయవాలు సులభంగా మరమ్మత్తులకు గురవుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి తగ్గుతాయి. అలాగే రాత్రి త్వరగా భోజనం చేస్తే నిద్రించే సమయానికి ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 3 గంటల వ్యవధి ఉండాలని వైద్యులు చెబుతుంటారు. కనుక త్వరగా భోజనం చేయడం వల్ల నిద్రకు భంగం కలగదు. పైగా మరుసటి రోజు ఉదయం కూడా త్వరగా నిద్రలేస్తారు. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. ఇక రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు సైతం చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. కనుక రాత్రి పూట త్వరగా భోజనం చేస్తుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

# ఫోన్ చూస్తే అంత ప్రమాదమా?



మా పాప వయసు ఒక సంవత్సరం. ఆరోగ్యంగా ఉంది. వ్యాక్సిన్ వేయించడానికి హాస్పిటల్‌కి వెళ్లినప్పుడు పిల్లలకు ఫోన్ ఇవ్వడం, టీవీ చూపించడం చేయొద్దని పీడియాట్రీషియన్ చెప్పారు. మా పాప ఇప్పుడిప్పుడే ఫోన్ చూస్తున్నది. ఫోన్ చూస్తే మరీ అంత ప్రమాదమా? దయచేసి సలహా ఇవ్వగలరు? ఇది మంచి ప్రశ్న. ఒకటి నుంచి మూడు సంవత్సరాల వయసులోపు పిల్లల్లో భాష బాగా అభివృద్ధి చెందుతుంది. చుట్టుపక్కల వాళ్లు మాట్లాడే మాటలు వింటూ పిల్లలు భాషను నేర్చుకుంటారు. పిల్లలు ఎన్నిసార్లు మాట్లాడటానికి ఎక్స్‌పోజ్ అయితే అంత మంచిది. దురదృష్టవశాత్తు ఈ తరం పిల్లలు వాళ్ల వయసు ఉన్న చిన్నారులతో కలిసి ఉండే సమయం తగ్గిపోతున్నది. ఫోన్, టీవీకి పరిమితమయ్యే పిల్లల్లో అర్థం చేసుకునే శక్తి తగ్గుపోతుంది. విన్న మాటలను ఏ సందర్భంలో ఎలా మాట్లాడాలన్నా గ్రహింపు శక్తిని కోల్పోతారు. సామాజిక అవగాహన పొందలేరు. అందువల్ల పిల్లల ప్రవర్తనలో విపరీత ధోరణి పెరుగుతుంది. కొందరిలో ఇది ఆటిజానికి దారితీయొచ్చు. మీ పీడియాట్రీషియన్ హెచ్చరించినట్టు.. దయచేసి పిల్లలకు ఫోన్, టీవీ అలవాటు చేయకండి. అది వ్యసనంగా మారుతుంది. చుట్టుపక్కల ఉన్న మనుషులతో మాట్లాడుతూ మాటలు నేర్చుకోవడానికి దూరమవుతారు. కాబట్టి, ఒకటి నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలు శారీరకంగా, మానసికంగా, సాంఘికంగా ఎదిగేటువంటి ప్రత్యేకమైన స్థితిలో ఉండాలి. వాళ్లు నడవడం, పరుగెత్తడం చేయాలి. సమాజంలో అందరినీ పరిశీలిస్తూ ఉండాలి. ఇతరుల మాటలు, భాషను వినడం వల్ల సమాజాన్ని అర్థం చేసుకుంటారు. ఫోన్, ట్యాబ్, టీవీకి అలవాటైతే అలాంటి అవకాశాన్ని కోల్పోతారు. కాబట్టి వైద్యులు చెప్పిన సలహా పాటించండి. మీకు తెలిసిన వాళ్లకు చెప్పండి. టీవీ, ఫోన్ చూడొద్దని చెప్పి, మీరు చూస్తూ ఉంటే.. పిల్లలు మీ మాటలు అంగీకరించరు, ఆచరించరు. కాబట్టి పెద్దలు కూడా స్వీయ నియంత్రణ పాటించాలి.

# బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లకు పనిచేసే సహజసిద్ధమైన పదార్థాలు.. రోజూ తీసుకుంటే ఎంతో మేలు..

బ్యాక్టీరియా లేదా వైరస్ ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు మనకు భిన్న రకాల రోగాలు వస్తాయి. చాలా మందికి ఈ ఇన్‌ఫెక్షన్లతో ముందుగా జ్వరం వస్తుంది. అది తీవ్రతరం అయ్యాక మనం చికిత్స తీసుకుంటాం. డాక్టర్లు మనకు బ్యాక్టీరియా అయితే యాంటీ బయాటిక్స్, వైరస్ ఇన్‌ఫెక్షన్ అయితే యాంటీ వైరల్ మందులను ఇస్తారు. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ తగ్గిపోతుంది. సూక్ష్మ క్రిములను తట్టుకునే శక్తి మనకు లభిస్తుంది. అయితే ఈ ఇన్‌ఫెక్షన్లు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కానీ ఇన్‌ఫెక్షన్ ఏదైనా సరే మన ఇంట్లోనే ఉండే కొన్ని పదార్థాలు సహజసిద్ధమైన యాంటీ బయాటిక్స్, యాంటీ వైరల్ మందులుగా పనిచేస్తాయి. కనుక ఇన్‌ఫెక్షన్ వచ్చిన వారు డాక్టర్ ఇచ్చిన మందులతోపాటు ఆయా పదార్థాలను తీసుకోవాలి. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ నుంచి త్వరగా బయట పడవచ్చు. జ్వరం కూడా త్వరగా తగ్గిపోతుంది. రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారు.



**అల్లం..**

అల్లాన్ని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే అల్లం సహజసిద్ధమైన యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. అలాగే ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. కనుక ఇది ఒక్కటే అనేక ఇన్‌ఫెక్షన్లకు మందుగా పనిచేస్తుంది. అల్లంలో జింజరాల్, టర్పెనాయిడ్స్, షోగోల్స్, జెరుమ్‌బోన్, జింజరోన్ అనే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. అలాగే శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తాయి. కనుక అల్లం రసంను రోజూ తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీన్ని రోజుకు 2 సార్లు భోజనానికి ముందు ఒక టీస్పూన్ మోతాదులో తాగాలి. దీని వల్ల అన్ని రకాల ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. ముఖ్యంగా బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్‌ల వల్ల వచ్చే జ్వరం తగ్గుతుంది. అల్లం రసం తాగకపోయినా నేరుగా చిన్న అల్లం ముక్కను తీసుకుని నోట్లో వేసుకుని బాగా నమిలి మింగాలి. ఇలా రోజుకు రెండు సార్లు చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

**ఉల్లిపాయలు..**

ఉల్లిపాయలను కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఉల్లిపాయలు లేకుండా అసలు కూరలను చేయరు. ఉల్లిపాయల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. వీటిల్లో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలను సిస్టీన్ సల్ఫాక్సైడ్స్ అని పిలుస్తారు. అలాగే ఉల్లిపాయల్లో శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ కూడా ఉంటాయి. ఇవన్నీ యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక రోగాలను తగ్గిస్తాయి. రోజూ భోజనంలో పచ్చి ఉల్లిపాయలను రెండు పూటలా తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఉల్లిపాయల్లో ఫైటో న్యూట్రియెంట్స్ సైతం అధికంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లపై నేరుగా పోరాటం చేస్తాయి. వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు ఉన్నవారు ఉల్లిపాయలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వ్యాధులను త్వరగా తగ్గించుకోవచ్చు.

**వెల్లుల్లి, తేనె, పసుపు..**

ఉల్లిపాయల్లాగే వెల్లుల్లి కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. దీన్ని కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఇది వంటలకు చక్కని రుచి, వాసనను అందిస్తుంది. వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తుంది. ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వీటిని నేరుగా తినవచ్చు. లేదా కాస్త వేయించి కూడా తినవచ్చు. అలాగే తేనె కూడా ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగాలను నయం చేస్తాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ రెండు పూటలా ఒక టీస్పూన్ మోతాదులో తేనెను తీసుకుంటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో పసుపు కూడా అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా పసుపు కలిపి తాగుతుంటే ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. ఇలా ఆయా వంటింటి పదార్థాలు ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయి.

# లక్షల్లో వేతనాలు.. ఉంటే చాలు ఈ స్కిల్!




నేడు కృత్రిమ మేథ (ఏఐ) వాయు వేగంతో విస్తరిస్తోంది. ప్రతిరోజూ ఏదో ఒక సరికొత్త ఏఐ టూల్ పుట్టుకొస్తోంది. ప్రతి ఒక్క పనికి ఏఐ చాట్‌బాట్స్ అందుబాటులోకి వస్తున్నాయి. ఇవి చాలా తేలిగ్గా, తక్కువ వ్యయంతో అధిక సమర్థతతో పనిచేస్తున్నాయి. నలుగురు చేయాల్సిన పని ఒక్కరితోనే పూర్తవుతోంది. దీంతో ఇప్పుడు ప్రతి ఒక్క వృత్తిలో సమర్థత పెంపులో ఏఐ నైపుణ్యం అత్యంత ఆవశ్యకంగా మారుతోంది. ఏఐ వృత్తి పరంగా, వ్యక్తిగతంగా పని విధానాలను సమూలంగా మార్చివేస్తోంది. పని ప్రదేశాన్నే కాదు జీవన విధానాలనే మార్చివేస్తున్న కృత్రిమ మేథ నైపుణ్యం.. తాజా సర్వేల్లో టాప్ స్కిల్‌గా నిలుస్తోంది. ఏఐ స్కిల్ ఉన్న నిపుణుల కోసం కంపెనీలు అన్వేషణ సాగిస్తున్నాయి. కృత్రిమ మేథపై పట్టున్న వారికి లక్షల్లో వేతనాలు ఇచ్చేందుకు కూడా వెనుకాడటంలేదు. అందుకే ఇప్పుడు కెరీర్ పరంగా ఏఐ కీలక నైపుణ్యంగా మారింది.

**మరింత విస్తరణ దిశగా**

మైక్రోసాఫ్ట్, మెటా, గూగుల్, ఓపెన్ ఏఐ వంటి పెద్ద టెక్ కంపెనీలు డేటా కేంద్రాలు, ఏఐ మౌలిక వసతులపై బిలియన్ల డాలర్లు వెచ్చిస్తున్నాయి. ఇది రాబోయే రోజుల్లో ఏఐ రంగం మరింతగా విస్తరిస్తుందనేందుకు నిదర్శనమని పేర్కొంటున్నారు. ఇంతటి భారీ స్థాయిలో ఏఐపై పెట్టుబడులు పెడుతున్న కంపెనీలు.. వీటి నిర్వహణకు అవసరమైన మానవ వనరుల నియామకాలు అదే స్థాయిలో చేపట్టనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంటే భవిష్యత్తులో జాబ్ మార్కెట్‌లో కృత్రిమ మేథ కీలకమైన నైపుణ్యంగా మారనుంది.

**తాజా నివేదిక అంచనాలు**

ద వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 'ద ఫ్యూచర్ ఆఫ్ జాబ్ రిపోర్ట్-2025' ప్రకారం.. అన్ని రంగాలను డిజిటల్ టెక్నాలజీ కమ్మేయనుంది. 2030 నాటికల్లా తమ వ్యాపారాలు పూర్తిగా డిజిటల్‌గా మారతాయని భావిస్తున్నట్లు 60 శాతం మంది పేర్కొనడం విశేషం. అత్యాధునిక సాంకేతికత ముఖ్యంగా ఏఐ అండ్ ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్ 86 శాతం, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ 58 శాతం, ఎనర్జీ జనరేషన్, స్టోరేజ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ 41 శాతం డిజిటల్ మార్పులకు కారణం కానున్నాయి. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో ఏఐ, బిగ్‌డేటా, నెట్‌వర్క్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలకు భారీ డిమాండ్ ఏర్పడనుందని ఈ నివేదిక అంచనావేసింది. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో.. ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్ స్పెషలిస్ట్‌లు, బిగ్ డేటా స్పెషలిస్ట్‌లు, ఫిన్‌టెక్ ఇంజనీర్స్, సాఫ్ట్‌వేర్ అండ్ అప్లికేషన్ డవలపర్స్, అటానమస్ అండ్ ఈవీ స్పెషలిస్ట్‌లు తదితర ఉద్యోగాలకు డిమాండ్ నెలకొంటుందని తాజా పేర్కొంది. మరోవైపు క్లరికల్, సెక్రటేరియల్ ఉద్యోగాలు భారీగా తగ్గనున్నాయి. ముఖ్యంగా క్యాషియర్స్, టికెట్ క్లర్క్స్, డేటా ఎంట్రీ క్లర్క్స్, బ్యాంక్ టెల్లార్ కొలువుల్లో కోతపడనుంది. అత్యంత వేగంగా డిమాండ్ పెరుగుతున్న నైపుణ్యాల్లో ఏఐ అండ్ బిగ్ డేటా టాప్‌లో ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో నెట్‌వర్క్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ లిటరసీ నిలిచాయి. ఈ మూడు టెక్ నైపుణ్యాలతోపాటు 2025%-%2030 మధ్యకాలంలో సృజనాత్మక ఆలోచన (క్రియేటివ్ థింకింగ్) ఒత్తిళ్లను తట్టుకొనే సామర్థ్యం (రెజిలియెన్స్), సరళత్వం-చురుకుదనం (ఫ్లెక్సిబిలిటీ అండ్ ఎజిలిటీ), కుతూహలం (క్యూరియాసిటీ), జీవితాంతం నేర్చుకోవాలి అనే అభిలాష ఉన్న వారికి కంపెనీలు నియామకాల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నాయి.

నిపుణుల కొరత

ఏఐ నిపుణుడిగా మారాలంటే.. ఐఐటీల్లో చదవాలి, టాప్ యూనివర్సిటీల నుంచి సర్టిఫికెట్‌లు ఉండాలి అనేది అపోహ మాత్రమే అంటున్నారు నిపుణులు. ఓ వైపు ఏఐ నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతుంటే.. మరోవైపు ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నిపుణులు అందుబాటులో లేరని నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో మానవ వనరుల నైపుణ్యాలు, కంపెనీల అవసరాల మధ్య తీవ్ర అంతరం నెలకొంది. ఏఐ నిపుణుల కొరత తీర్చేందుకు పెద్ద ఎత్తున అప్‌స్కిల్లింగ్ చేపట్టాలని సూచిస్తున్నారు. ఏఐ రంగంలో ప్రవేశించాలనుకునే వారు వ్యక్తిగతంగా స్వీయ అసెస్‌మెంట్ చేసుకోవాలి. జాబ్ మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా తమలో నైపుణ్యాలు లేకుంటే వాటిని మెరుగుపరచుకునే దిశగా ప్రయత్నం చేయాలి. మొదట యూట్యూబ్ తదితర ఆన్‌లైన్ మార్గాల ద్వారా ప్రాథమిక అవగాహన పెంచుకోవాలి. ఆ తర్వాత బేసిక్ ఆన్‌లైన్ షార్ట్‌టర్మ్ కోర్సుల ద్వారా ప్రాథమిక అంశాలు నేర్చుకోవచ్చు. స్వయం, ఎన్‌పీటీఈఎల్ తదితర మార్గాల ద్వారా ఐఐటీలు వంటి ప్రముఖ ఇన్‌స్టిట్యూట్స్ అందిస్తున్న ఉచిత కోర్సుల ద్వారా ఏఐపై పట్టు పెంచుకొని జాబ్ మార్కెట్‌లో అవకాశాల కోసం అన్వేషించొచ్చు!!

# పక్కా ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమే

## తల్లయ్యాక తన ప్రాధాన్యతలు మారాయన్న కరీనా కపూర్

## రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తానని వెల్లడి

## పక్కా ప్లానింగ్ తో పిల్లల బాధ్యతను మేనేజ్ చేశానన్న కరీనా

## తన భర్త పిల్లలను చూసుకున్నారని వెల్లడి





బాలీవుడ్ టాప్ హీరోయిన్లు దీపికా పదుకొణె, కరీనా కపూర్ ఖాన్ తల్లయ్యాక కెరీర్‌ను, పిల్లల బాధ్యతలను ఎలా బ్యాలెన్స్ చేయాలనే విషయంపై భిన్నమైన అభిప్రాయాలను పంచుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. పని గంటల పరిమితిపై దీపికా చేసిన వ్యాఖ్యలు ఒకెత్తు అయితే, ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమేనని కరీనా చెప్పడం మరో ఎత్తు.

తల్లయ్యాక తన ప్రాధాన్యతలు మారాయని, రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తానని దీపిక స్పష్టం చేశారు. కొత్తగా తల్లయిన వారికి చిత్ర పరిశ్రమ, కుటుంబం మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. అయితే, ఈ నిబంధన వల్ల భారీ ప్రాజెక్టులైన 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్, ప్రభాస్-సందీప్ వంగా 'స్పిరిట్' వంటి సినిమాల నుంచి ఆమె తప్పుకోవాల్సి వచ్చిందని వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు సినిమా మేకింగ్‌లో ఇది ఎప్పుడూ సాధ్యం కాదని విమర్శిస్తున్నారు. మరోవైపు కరీనా స్పందిస్తూ... 'ద బకింగ్‌హామ్ మర్డర్స్' షూటింగ్ కోసం లండన్‌లో 35 రోజులు ఉండాల్సి వచ్చినప్పుడు, పక్కా ప్లానింగ్‌తో పిల్లల బాధ్యతను మేనేజ్ చేశానని చెప్పారు. తను పనిలో ఉన్నప్పుడు భర్త సైఫ్ అలీ ఖాన్ ఇంట్లో పిల్లలతో ఉండి చూసుకున్నారని, ఇద్దరూ ఒకేసారి పని కోసం బయటకు వెళ్లకూడదనే నిబంధన పెట్టుకున్నామని తెలిపారు. షూటింగ్ మధ్యలో విరామం తీసుకుని ఇండియా వచ్చి పిల్లలతో గడిపేలా చిత్ర యూనిట్ సహకరించిందని, అన్నీ ముందుగానే ప్లాన్ చేసుకుంటే ఇబ్బంది ఉండదని ఆమె అభిప్రాయపడ్డారు.

మొత్తానికి, దీపికా 'పని గంటల తగ్గింపు'ను కోరుతుంటే, కరీనా మాత్రం 'పరస్పర అవగాహన, ప్లానింగ్' తో ముందుకు వెళ్లవచ్చని సూచిస్తున్నారు.

# జోరు పెంచిన నయనతార.. మరో క్రేజీ హీరోతో ఛాన్స్!





ప్రతిభతో పాటు అదృష్టం కూడా ఉంటే ఇండస్ట్రీని దశాబ్దాల పాటు ఏలేయొచ్చు అని నిరూపిస్తున్న అతి కొద్ది మంది హీరోయిన్స్ లో నయనతార ప్రథమ స్థానంలో నిలుస్తుంది. సౌత్ లేడీ సూపర్ స్టార్ గా పేరు దక్కించుకున్న ఈమె తమిళ్, మలయాళం, తెలుగు , హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఒకవైపు హీరోయిన్ పాత్రలతో మరొకవైపు ఆధ్యాత్మిక పాత్రలతో మెరిసిన నయనతార.. అటు యాక్షన్ పెర్ఫార్మెన్స్ తో కూడా అదరగొడుతున్న విషయం తెలిసిందే. ఒకవైపు హీరోయిన్గా మరొకవైపు నిర్మాతగా కూడా అడుగులు వేస్తున్న ఈమె.. ఇప్పుడు ఏకంగా టాలీవుడ్ మొదలుకొని బాలీవుడ్ వరకు సీనియర్ స్టార్ హీరోలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. విషయంలోకి వెళ్తే .. ప్రముఖ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈమె.. సరోగసి ద్వారా ఇద్దరు మగ కవల పిల్లలకు జన్మనిచ్చింది. వివాహం తర్వాత ఈమె జోరు మరింత పెరిగిందనే చెప్పాలి. ఇందులో భాగంగానే .. 2023లో షారుక్ ఖాన్ తో కలిసి 'జవాన్' సినిమా చేసి ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. అటు బాలీవుడ్ లో కూడా తన మార్కెట్ ను పెంచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ ఏడాది మెగాస్టార్ చిరంజీవితో 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా చేసి ఇండస్ట్రీ హిట్ ను తన ఖాతాలో వేసుకుంది అంతేకాదు తాను పెట్టుకున్న కండిషన్స్ అన్నింటిని కూడా పక్కన పెట్టి మరీ ఈ సినిమాను ప్రమోట్ చేసి వార్తల్లో నిలిచింది నయనతార. అయితే అలాంటి ఈమె ఇప్పుడు మరో క్రేజీ హీరో సరసన నటించే అవకాశాన్ని అందుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. ఆయన ఎవరో కాదు బాలీవుడ్ స్టార్ హీరో, కండల వీరుడు సల్మాన్ ఖాన్. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఒక బడా ప్రాజెక్టులో నయనతార అవకాశం అందుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక దీనిపై త్వరలోనే అటు చిత్ర బృందం నుండి లేదా ఇటు నయనతార నుండి అధికారిక అనౌన్స్మెంట్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఏది ఏమైనా వయసు పెరుగుతున్నా కూడా నయనతార క్రేజ్ ఏమాత్రం తగ్గట్లేదు.. లేడీ సూపర్ స్టార్ అనే ట్యాగ్ కి తగ్గట్లుగానే స్టార్ హీరోల సినిమాలలో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. ఇక ఎంతోమందికి రోల్ మోడల్ గా నిలిచిన నయనతార ప్రతిభతో పాటు అదృష్టాన్ని కూడా మూటగట్టుకొని ఇండస్ట్రీలో స్టార్ హీరోలతో సమానంగా దూసుకుపోతూ ఉండడం విశేషం. ఇక నయనతార ప్రస్తుత సినిమాల విషయానికొస్తే.. ఒకవైపు స్టార్ హీరోల సినిమాలలో హీరోయిన్ గానే కాకుండా.. మరొకవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అలరిస్తోంది. అందులో భాగంగానే గతంలో వచ్చిన మూకుత్తి అమ్మన్ సినిమాకి సీక్వెల్ గా వస్తున్న మూకుత్తి అమ్మన్ 2లో నటిస్తోంది. ఈ చిత్రానికి ప్రముఖ స్టార్ డైరెక్టర్ సుందర్ సి దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో వరల్డ్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమాలో కూడా అవకాశం అందుకుంది . కన్నడ హీరో యష్ లీడ్రోల్ పోషిస్తున్న ఈ సినిమాలో ఆయనకు సోదరి పాత్రలో యాక్షన్ పర్ఫామెన్స్ తో అదరగొట్టడానికి సిద్ధమయ్యింది నయనతార. అలాగే బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్లో వస్తున్న ఎన్బికె 111 సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది. ఏదిఏమైనా అటు క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఇటు హీరోయిన్ మరొకవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అలరిస్తోంది.

# రకుల్ ప్రీత్ సింగ్ వేగం అక్కడా తగ్గిందే!





-స్పైడర్- రిలీజ్ ముందు వరకూ రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ లో ఎంత బిజీగా ఉండేదో చెప్పాల్సిన పనిలేదు. వరుసగా స్టార్ హీరోల సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేది. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు తెలుగు అవకాశాలు అందుకుంది. కానీ -స్పైడర్- రిలీజ్ అనంతరం సీన్ మారింది. అప్పటి నుంచి అవకాశాలు తగ్గాయి. అలాగని పూర్తిగా అవకాశాలే లేకుండా పోలేదు. ఏదో సినిమాలో ఛాన్స్ అందుకుని టచ్ లో ఉండేది. కానీ బాలీవుడ్ లో రీలాంచ్ అయిన తర్వాత మాత్రం తెలుగు సినిమాల్ని లైట్ తీసుకుంది. ఆ సమయంలో వచ్చిన టాలీవుడ్ అవకాశాలు కూడా కాదంది. కానీ అనూహ్యంగా బాలీవుడ్ అవకాశాలతో బిజీ అయింది. ఎంతలా అంటే ఊపిరి సలపనంతగా సినిమాలు చేసింది. ఇదే సమయంలో వరుసగా కోలీవుడ్ లో కూడా అవకాశాలు ఊపందుకున్నాయి. దీంతో తమిళ, హిందీ భాషల్ని బ్యాలెన్స్ చేసి కెరీర్ ని ముందుకు తీసుకెళ్లింది. దాదాపు కెరీర్ మొత్తంలో ఇప్పటి వరకూ 18 హిందీ సినిమాలు చేసింది. -యారియాన్- బాలీవుడ్ అరంగేట్రం చేసింది. అటుపై -అయ్యారీ-, - దే దే ప్యార్ దే- లో నటించింది. ఈ సినిమా అమ్మడికి బాలీవుడ్ లో మంచి బ్రేక్ ఇచ్చింది. అనంతరం -మర్జావాన్-, -షిమ్లా మిర్చి-, -సర్దార్ కా గ్రాండ్‌సన్,- అటాక్: పార్ట్ 1-, -రన్‌వే 34-, -కట్‌పుట్లీ-, -డాక్టర్ జి,- -థాంక్ గాడ్-, -ఛత్రీవాలీ-, -ఐ లవ్ యు-, -హిందుస్థానీ 2-, - మేరే హస్బెండ్ కీ బీవీ- , -దే దే ప్యార్ దే 2- లో నటించింది. అయితే బాలీవుడ్ లో రకుల్ ప్రీత్ సింగ్ వేగం బాగా తగ్గింది. ప్రస్తుతం అమ్మడి ఖాతాలో ఒకే ఒక్క ప్రాజెక్ట్ ఉంది. -పతి పత్నీ ఔర్ వో 2- లో నటిస్తోంది. ఈ సినిమా మినహా కొత్త ప్రాజెక్టులు వేటికి అమ్మడు సైన్ చేసింది లేదు. ఈ సినిమా కూడా గత ఏడాది కమిట్ అయిన చిత్రం. కొత్త ఏడాదిలో ఎలాంటి కథలు విన్నట్లు బాలీవుడ్ లో ప్రచారం కూడా జరగలేదు. దీంతో ఉత్తరాదిన రకుల్ హవా తగ్గిందా? అన్న ప్రచారం ఊపందుకుంది. అటు భర్త జాకీ భగ్నానీ కూడా ఆర్థిక సంక్షోభంలో ఉన్న సంగతి తెలిసిందే. వరుస ఫ్లాప్ లతో పూజ ఎంటర్ టైన్ మెంట్స్ నష్టాల్లో కూరుకుపోయింది. దీంతో ఉన్న ఆస్తులు కూడా అమ్మాల్సి వచ్చింది. ఈ సమయంలో రకుల్ సినిమాలు కొంత కాలం పాటు ఫ్యామిలీకి అండగా నిలిచాయి. కానీ ఇప్పుడు ఆమెకు అవకాశాలు తగ్గడం మరింత ప్రతికూల పరిస్థితులకు దారి తీసే అవకాశం ఉంది.

# పెరగనున్న కిచెన్ బడ్జెట్..

## గ్యాస్ బండ మాత్రమే కాదు వంటనూనె ధరలు కూడా మండే అవకాశం..?




అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం అటు ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలపైన స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే ప్రపంచ మార్కెట్ల పైన దీని ప్రభావం స్పష్టంగా చూడవచ్చు. ప్రపంచంలోనే అత్యంత బిజీ ఓడరేవులైనటువంటి గల్ఫ్ దేశాలకు చెందిన పలు ఓడరేవులు మూతపడుతున్నాయి. ఇరాన్ చేస్తున్న దాడుల కారణంగా నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో భారత్ చైనా వంటి దేశాలు తీవ్రమైన ఇంధన కొరత ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం అటు ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలపైన స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే ప్రపంచ మార్కెట్ల పైన

దీని ప్రభావం స్పష్టంగా చూడవచ్చు. ప్రపంచంలోనే అత్యంత బిజీ ఓడరేవులైనటువంటి గల్ఫ్ దేశాలకు చెందిన పలు ఓడరేవులు మూతపడుతున్నాయి. ఇరాన్ చేస్తున్న దాడుల కారణంగా నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో భారత్ చైనా వంటి దేశాలు తీవ్రమైన ఇంధన కొరత ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు అరేబియా సముద్రంలో అత్యంత కీలకమైనటువంటి సముద్ర మార్గాల్లో తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్న నేపథ్యంలో నౌకలు నడవడం లేదు. . దీంతో తాజాగా ప్రపంచ సరఫరా వాణిజ్యం పైన దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే వంట గ్యాస్ ధరలు భారీగా పెరిగిపోయాయి. దీనికి తోడు ఇప్పుడు వంట నూనెల ధరలు కూడా సామాన్యులకు షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఇరాన్ అమెరికా యుద్ధ ప్రభావంతో ప్రపంచ సరుకు రవాణా వ్యవస్థలు తీవ్ర అంతరాయానికి గురవుతున్నాయి. దీనివల్ల భారత్ దిగుమతి చేసుకునే అనేక వస్తువులు తీవ్ర అంతరాయానికి గురవుతున్నాయి. ఇందులో వంటనూనెను ప్రత్యేకంగా చెప్పవచ్చు. మనదేశంలో సన్ ఫ్లవర్ నూనె ఎక్కువగా మధ్య ఆసియా, ఉక్రెయిన్, తూర్పు యూరప్ దేశాల నుంచి ఎక్కువగా దిగుమతి అవుతుంది. ముఖ్యంగా అరేబియా సముద్రం ద్వారా మాత్రమే ఈ సరుకు రవాణా ఎక్కువగా జరుగుతుంది. తాజా యుద్ధ వాతావరణం నేపథ్యంలో నౌకలు తిరిగే మార్గాలు మూసివేశారు. ఫలితంగా వంటనూనెల ధరలు దేశీయ మార్కెట్లో భారీగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వంట నూనెల్లో ఎక్కువగా వాడేది సన్ ఫ్లవర్ నూనె దీని ధర ప్రస్తుతం గడచిన వారంలో 20 రూపాయలు పెరిగింది. ప్రస్తుతం సన్ ఫ్లవర్ నూనె ధర 150 రూపాయల నుంచి 170 రూపాయలకు చేరుకుంది. అదే సమయంలో పామాయిల్ ధర కూడా ఒక లీటర్ పైన 20 రూపాయలు పెరిగింది.

రాబోయే రోజుల్లో వంట నూనెల ధరలు మరింత పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వంట నూనెలు ఎక్కువగా విదేశాల నుంచి దిగుమతి అవుతున్న నేపథ్యంలో ఈ పరిస్థితి తలెత్తింది అని చెప్పవచ్చు. మన దేశం నుంచి ఎక్కువగా గల్ఫ్ దేశాలకు ఎగుమతి అయ్యే వస్తువుల విషయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఎక్కువగా గల్ఫ్ దేశాలకు ఎగుమతి అయ్యే ఆహార వస్తువులు భారతదేశానికి చెందిన ప్రముఖ నౌకాశ్రయాలలో నిలిచిపోయాయి, దీని ప్రత్యక్ష ప్రభావం అటు మాంసం పరిశ్రమ, వ్యవసాయ ఉత్పత్తులు, పౌల్ట్రీ పరిశ్రమ, అలాగే పలు ఇంజనీరింగ్ పరికరాలు, ఎలక్ట్రానిక్స్, వస్త్ర పరిశ్రమ పైన నేరుగా ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది. మన దేశానికి చెందిన ఫార్మా రంగానికి కూడా గల్ఫ్ దేశాలు అతిపెద్ద మార్కెట్ అని చెప్పవచ్చు. ఇరాన్ అమెరికా యుద్ధం కారణంగా దీని ప్రభావం స్పష్టంగా ఫార్మా రంగం పైన కూడా కనిపిస్తోంది.

# జక్కన్న 'వారణాసి'..

## ఫస్ట్ ఇండియన్ మూవీ అవుతుందా?





దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్ లో తెరకెక్కుతున్న వారణాసి మూవీపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ చరిత్రలో నెవ్వర్ బిఫోర్ అనేలా సినిమా రూపొందుతుందని తెలుస్తోంది. తాజాగా వారణాసి.. ఓ విషయంలో ఫస్ట్ ఇండియన్ మూవీగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. నిజానికి వారణాసిపై మంచి అంచనాలు నెలకొనగా.. థియేట్రికల్ రైట్స్ కు భారీ డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది సినిమా రిలీజ్ కానుండగా.. ఇప్పటి నుంచే పెద్ద ఎత్తున ఆఫర్స్ వస్తున్నాయని సమాచారం. ఓవర్సీస్ రైట్స్ కోసం ఒక ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ దాదాపు రూ.160 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ాశ్రీంశీ అందులో నిజమెంతో తెలియదు కానీ.. నెట్టింట ప్రచారం మాత్రం జరుగుతోంది. ఒకవేళ ఆ డీల్ ఖరారైతే, ఓవర్సీస్ రైట్స్ రూపంలోనే అంత భారీ మొత్తాన్ని అందుకున్న తొలి భారతీయ సినిమాగా వారణాసి రికార్డు సృష్టించే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో ఇంకా ఓవర్సీస్ రైట్స్ ఆఫర్ పై వారణాసి మేకర్స్ డిసైడ్ అవ్వలేదని వార్తలు వస్తున్నాయి. నిజానికి ఒక సినిమాపై ఆసక్తి పెరగడానికి ట్రైలర్ లేదా టీజర్ కారణమవుతుంది. కానీ వారణాసి విషయంలో మాత్రం టైటిల్ గ్లింప్స్ విడుదలతోనే భారీ చర్చ మొదలైంది. దర్శకుడు రాజమౌళి తన ప్రత్యేక శైలిలో కథ రేంజ్ తో పాటు సినిమా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ గ్లింప్స్ ను రూపొందించడంతో ప్రేక్షకుల్లో ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ఓవర్సీస్ భారీ ఆఫర్ కు ఆ గ్లింప్సే కారణమని చెప్పాలి. ఇక సినిమా విషయానికొస్తే.. ఫాంటసీ మైథలాజికల్ జోనర్ లో తెరకెక్కుతున్న మూవీలో మహేష్ బాబు భిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారు. ముఖ్యంగా ఆయన రాముడి రూపంలో కనిపించే సన్నివేశాలు సినిమాలో కీలకంగా ఉంటాయని ప్రచారం జరుగుతోంది. ఇది మహేష్ కెరీర్ లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్ అని చెప్పాలి. ఆయనతోపాటు బాలీవుడ్ స్టార్ హీరో ప్రియాంక చోప్రా కీలక పాత్ర పోషిస్తున్నారు. మందాకినిగా కనిపించనున్నారు. మాలీవుడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ విలన్ కుంభ పాత్రలో నటిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీతం అందిస్తున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ పై కేఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. కథ, విజువల్స్, యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ ఇంటర్నేషనల్ లెవెల్ లో ఉండేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వారణాసి చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని నిర్మాతలు టార్గెట్ పెట్టుకున్నారు. ముఖ్యంగా 120కి పైగా దేశాల్లో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.